18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 14 మార్చి 2025 | పేజీలు 18

# నేడు శ్రీవారి బ్రహ్మ గరుడోత్సవం



**కదిరి, మేజర్ న్యూస్:** ఖాద్రి లక్ష్మీ నార సింహుని బ్రహ్మో త్సవాలలో భాగంగా నేడు (శుక్రవారం రాత్రి) శ్రీవారి బ్రహ్మ గరోత్సవం (గరుడ సేవ) వాహనంపై భక్తులకు దర్శన భాగ్యం కల్పించను న్నారు. ప్రజా గరుడ సేవలో ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు స్వామి విలవేల్పులు భారీగా తరలి వస్తారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా బీపీ నారాయణ ప్ప శెట్టి, రెడ్డమ్మ, కుటుంబ సభ్యులు, బేరి వర్తకులు కుటా గుళ్ళ వాసులు వ్యవహరించునున్నారు.



## రేషన్ అక్రమ రవాణాను.. పట్టుకోండి చూద్దాం..

**గుంతకల్లులో రెచ్చిపోతున్న రేషన్ బియ్యం మాఫియా**

- గుట్టుగా కొనేస్తాం.. అక్రమంగా తరలిస్తాం.. లక్షల్లో సంపాదిస్తాం అన్న రీతిలో దందా
- కమిషన్ పద్ధతిలో మనుషులను పెట్టి బియ్యం సేకరణ
- ఎవరికి కనిపించని ప్రదేశంలో వాహనాల్లోకి మార్పించేసి రాత్రికి రాత్రి తరలింపు
- ఇంత జరుగుతున్న అధికారుల మౌనం ఎందుకో ?

నిరుపేదలకు ఆకలి కష్టాలు తీర్చాలని ఉద్దేశంతో ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రతి నెల నెల కచ్చితంగా ఇంటింటికి రేషన్ బియ్యాన్ని సరఫరా చేయిస్తుంది. అయితే వాటిని ఎంతో మంది నిరుపేదలు సద్వినియోగం చేసుకొని కడుపులో నింపుకుంటున్నారు. అయితే మరికొందరు గుట్టుచప్పుడు కాకుండా అమ్మేస్తున్నారు. దీంతో దీనినే అదునుగా భావించిన కొందరు అక్రమార్కులు వాటిని సేకరించి తరలించి లక్షల్లో సంపాదిస్తున్నారు.

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్**

**వీధుల్లో తిరుగుతూ బియ్యాన్ని సేకరిస్తూ ఆటోలో తరలిస్తూ :** గుంతకల్లు పట్ట ణంలోనే గుత్తి రోడ్డులోని మిల్లు స్కూల్ సమీపంలో ఉన్నటువంటి ఒక వ్యక్తి ఈ రేషన్ మాఫియాను నడిపిస్తున్నట్లు సమాచారం. ఇతను కొంతమంది వ్యక్తులను రేషన్ బియ్యం సేకరణ కోసం వీధుల్లోకి పంపిస్తాడు. వారు కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ఒక సేరు 12 రూపాయలు చొప్పున కొనుక్కుంటారు. వాటిని మూటలుగా కట్టి ఒక చోటు పెట్టేస్తారు సాయంత్రం చీకటి అవగానే వాటిని ఆటోలో పెట్టి ఎవరికీ తెలియని ప్రదేశానికి పంపిస్తారు. అక్కడ వీటిని కొలిచేసి మాఫియాను నడిపిస్తున్న వ్యక్తికి వాటిని అమ్మేసి డబ్బులు తీసుకొని వీరు వచ్చేస్తారు. కానీ అతను వాటిని ఇతర పెద్ద వాహనాల్లోకి మార్పించేసి అక్కడ నుంచి రాత్రికి రాత్రే గుట్టు చప్పుడు కాకుండా

02



## 17 నుంచి పదోతరగతి పరీక్షలు

### సెల్‌ఫోన్లకు అనుమతి లేదు..

### జిల్లా కలెక్టర్ టియస్ చేతన్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఈ నెల 17 నుంచి ప్రారంభం కాను న్న పదోతరగతి పరీక్షలకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ టియస్ చేతన్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహణపై సంబంధిత ఎమ్మార్వో, ఎంపీడీలు, మున్సిపల్ కమిషనర్లతో, మండల వి ద్యాశాఖ అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి, డీఈవో కిష్టప్ప, జిల్లా అధికారులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17 నుండి ఏప్రిల్ 1 వరకూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉ.9.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.45గం.ల వరకూ పరీక్షలు జరుగుతాయని, పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు ఉంటాయన్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్సు,నెట్ సెంటర్లను మూసి ఉంచాలని, జిల్లాలో ఈ ఏడాది 23,730 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. వీరిలో 22, 295 మంది రెగ్యులర్ విద్యార్థులు,1435 మంది ప్రయివేటు విద్యార్థులు విద్యార్థులు ఉన్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 104 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు

మిగతా 2లో



## ఎర్రగుడి గంగమ్మ జాతర ఘనంగా నిర్వహిద్దాం..

- భక్తులకు అమ్మవారి దర్శనానికి సౌకర్యార్థంగా ఏర్పాట్లు చేయండి..
- జేసీ ప్రభాకర్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** ఎర్రగుడి గంగమ్మ జాతర ఘనంగా నిర్వహిద్దామని మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గంగాదేవి పల్లి ప్రాంతానికి దగ్గరలో ఉన్న ఎర్రగుడి గంగమ్మ దేవస్థానాన్ని గురువారం సంద ర్శించారు. ఉగాది పండుగను పురస్కరించుకొని నిర్వహించే జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. అమ్మవారి దర్శనానికి భక్తులకు సౌకర్యార్థంగా ఏర్పాట్లు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్వీ రవీంద్రా రెడ్డి, మరియు కార్యకర్తలు, గంగాదేవి పల్లి గ్రామస్తులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్కడ పడగొట్టారు.. ఇక్కడ ప్రోత్సహించారు!



మూడో డివిజన్లో ఓ అనధికారిక భారీ షెడ్డును తొలగించిన ప్లానింగ్ అధికారులు

స్పష్టంగా అందరికీ అర్థం అయ్యేలా ఉన్నది ఉన్నట్లుగా అనంత నగర ప్లానింగ్‌లో హద్దులు మీరిన ప్లానింగ్ తో అవినీతి, అక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయని, ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే ఆ శాఖను కొందరు వ్యక్తిగత ఖజానా పెంచుకునేందుకే అనేలా వాడేసుకుంటున్నారని తెలియజేశాము.

03

**అనంతపురం, మేజర్ న్యూస్**



అరవింద నగర్ మొదటి క్రాస్‌లో ప్రధాన రోడ్డును ఆక్రమించి ఏర్పాటైన అనధికారిక సెల్లార్

- అనధికారిక కట్టడాల్లో అధికారుల ట్విస్ట్‌లు
- ప్లానింగ్ డైరెక్టర్ ఆదేశించిన చర్యలకు వెనకడుగు
- బడాబాబుల వద్ద అనంత ప్లానింగ్ అధికారుల భాన్ చంద్ వ్యవహారాలు
- అన్ని గమనిస్తూ అదే గమ్మత్తులో ఏసీబీ, విజిలెన్స్
- అక్రమ కట్టడాలతో రూ. కోట్లలో నష్టపోతున్న ప్రభుత్వం

### నూటికి 90 శాతం అక్రమాలే!

అనంతపురం అర్బన్ నియోజకవర్గం, అనంత నగర ప్లానింగ్ లో నూటికి 90 శాతం మేర అక్రమ కట్టడాలు వెలిశాయి. ప్లానింగ్ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా 25%, ఒకలా అనుమతి తీసుకొని మరోలా కట్టినవి 30%, రెసిడెన్షియల్ అనుమతి తీసుకుని కమర్షియల్ గా కట్టినవి 20%, ఇక ప్రభుత్వ ఆదాయానికి చెల్లించాల్సిన పన్నులకే పంగనామం పెట్టి 14% పన్ను ఎగ్గొట్టిన బిల్డింగులు 15% ఇలా మొత్తానికి నూటికి 90% మేర అనంత నగర ప్లానింగ్ లో యదేచ్ఛగా యేటా రూ, కోట్ల సొమ్ము పక్కదారి పడుతోంది. ఇదే విషయంపై మేజర్ న్యూస్ ఆధారాలతో పాటు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటైన బిల్డింగులు సమాచారాన్ని, చిత్రాలను కథనాల రూపంలో పొందుపరిచాము. జనవరి 30, 2025న "మేము బడా మా జోలికి వస్తే ఎవరికైనా దడ", "పేదలపైనే ప్రతాపం బడా బాబులను వదిలేస్తున్నారు" అంటూ ఒక కథనాన్ని, అదేవిధంగా నిన్నటి రోజు మార్చి 13న హద్దులు మీరిన ప్లానింగ్ అక్రమాలు అంటూ మరో కథనాన్ని ప్రచురించింది.

## ఆర్ట్స్ కళాశాలకు అకాడమిక్ ఏ గ్రేడ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు అకడమిక్ పరంగా ఏ గ్రేడ్ లభించింది. కళాశాల విద్యాశాఖ ఏటా ప్రతి కళాశాలలోని బోధన, పరిశోధన మౌలిక సదుపాయాలు గురించి అధ్యయనం చేయడానికి డిగ్రీ కళాశాల అధ్యాపకులచే అకడమిక్ ఆడిట్ కమిటీని నియమిస్తుంది. అందులో భాగంగా నలుగురు సభ్యులతో కూడిన కమిటీ గురువారం కళాశాలను సందర్శించింది. ముందుగా ప్రిన్సిపాల్ పద్మశ్రీ తో మాట్లాడి కళాశాల విషయాల గురించి తెలుసుకున్నారు. అనంతరం ప్రతిభాగాన్ని సందర్శించి అందులో అకడమిక్ అంశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి అనువైన సలహాలను ఇవ్వడం జరిగింది. తర్వాత సాయంత్రం డ్రామా హాల్లో అధ్యాపకులతో సమావేశం కావడం జరిగింది. ఉదయం నుంచి తనిఖీ చేసిన విషయాలు గురించి తెలియజేస్తూ భవిష్యత్తులో మెరుగుపరచుకోవాల్సిన విషయాల గురించి వివరించారు. ఈ సమావేశంలో అకడమిక్ ఆడిట్ సభ్యులు గోపి నాయక్, అన్నపూర్ణ, సయ్యద్ జహ్రాల, కిరణ్ కుమార్, ప్రిన్సిపల్ పద్మశ్రీ , వైస్ ప్రిన్సిపాల్ సహదేవ, కోఆర్డినేటర్ జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయానికి వెండి ఊయల బహూకరణ

### కుటుంబ సభ్యులతో కలిసి ఆలయకమిటీకి అందజేసిన బండి కిష్టప్ప



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, షిరిడి సాయిబాబా ఆలయ గౌరవాధ్యక్షులు బండి కిష్టప్ప తన కుటుంబ సభ్యుల తో కలిసి పట్టణంలోని షిరిడి సాయిబాబా ఆలయానికి గురువారం వెండి ఊయలను బహుకరించి , తన భక్తిని చాటుకున్నారు. అంతకు ముందు బండి కిష్టప్ప తన సతీమణి సరస్వతి మరియు కుటుంబ సభ్యులు హరీష్ కుమార్, భారతి, కృష్ణవేణి, లోహిత్, నరసా రెడ్డి, నరేంద్రలతో కలిసి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం కుటుంబ సభ్యుల చేతుల మీదుగా వెండి ఊయలను ఆలయకమిటీ అధ్యక్షులు రాధాకృష్ణ , కోశాధికారి గెల్లి లక్ష్మణ్ణలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులు త్రికరణ శుద్ధిగా మెలగాలని ఆధ్యాత్మిక బోధన చేయడానికి దేవదూతగా అవతరించిన సాయిబాబా భక్తులకు ముక్తి, మో క్షమార్గం చూపారని తెలిపారు. ప్రజలు కూడా జీవితంలో ఆధ్యాత్మికతను పెంపొందించుకుని ప్రశాంత జీవనం గడపాలని ఆయన ఆకాంక్షించారు.

## 17 నుంచి పదో తరగతి పరీక్షలు

▸▸ మొదటి పేజీ తరువాయి

చేస్తున్నామన్నారు. ఓపెన్ స్కూల్ విద్యార్థులు 780 మంది 11 సెంటర్లలో పరీక్షలకు హాజరు అవుతున్నారని, విడతకు 1186 మంది చొప్పున రెండు విడతలకు 2372 మంది ఇన్విజిలేటర్లను నియమిస్తున్నట్లు చెప్పారు. సమస్యాత్మక క్రేంద్రాలుగా 6 సెంటర్లను గుర్తించడమైనదని, వాటి పై ప్రత్యక నిఘా ఏర్పాటు చేయవలసినదిగా సంబంధిత తహసీల్దార్లును ఆదేశించడమైనది. పర్యవేక్షణకు ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతీ సెంటర్‌కు ఒక ఛీఫ్ సూపరింటిండెంట్‌ను, ఒక డిపార్ట్‌మెంట్ అధికారిని నియమించామన్నారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలవుతుందని, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరీక్షా కేంద్రాలకు సమీపాన ఉన్న జీరాక్సు సెంటర్లను పరీక్షల సమయంలో మూసివేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా లేబర్ డిపార్ట్మెంట్ ను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో లైటింగ్, త్రాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలను కల్పించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని, ఇన్విజిలేటర్లు సైతం సెల్‌ఫోన్లు తీసుకురాకూడదని స్పష్టం చేశారు.

## 15న టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం 15వ తేదీ శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గురువారం టీడీపీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్వయంగా అర్జీలు స్వీకరిస్తారని తెలిపింది. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలతో పాటు, టీడీపీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరింది.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

### రాష్ట్ర మంత్రులకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి విజ్ఞప్తి





**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** శింగనమల నియోజక వర్గంలోని సమస్యలపై రాష్ట్ర మంత్రులు దోలా బాల వీరాంజనేయస్వామి, నిమ్మల రామానాయుడులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గురువారం అమరావతిలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శింగన మల నియోజకవర్గ పరిధిలోని ఎస్సి వసతి గృహాలలోని సౌకర్యాల కల్పనకు, ఎస్సి కాలనీలలో అభివృద్ధి పనులు కు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎన్నికల హామీ మేరకు బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి,ఎస్సి సంక్షేమ శాఖ మంత్రి దోలా బాల వీరాంజనేయ స్వామికి ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని మిడ్ పెన్నారు హెచ్.ఎల్.సి. కెనాల్ ఆధునికీకరణ కొరకు, చాగల్లు రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా ముంపుకు గురైన ఉల్లికల్లు,ఉల్లికంటిపల్లి గ్రామాలకు ఆర్అండ్ఆర్ ప్యాకెజి కింద పునరావసం కల్పించాలని, గండికోట రిజర్వాయర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు విడుదల కొరకు నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి ఎమ్మెల్యే వినతిపత్రం సమర్పించారు.పై సమస్యలుపై మంత్రులిద్దరు సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి

### మున్సిపల్ కమీషనర్ ను కోరిన టీడీపీ నాయకులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఎండాకాలం ప్రారంభమై ఎండలు మండిపోతున్న సందర్భంగా పట్టణంలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డిని టీడీపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు కోరారు. మున్సిపాల్టీలోని కమీషనర్ చాంబర్‌లో గురువారం ఆయన మున్సిపల్ కమీషనర్ ను కలిసి సమస్యలపై చర్చించారు. చాలా చోట్ల వీధి దీపాలు వెలగడం లేదని, కొన్ని చోట్ల కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, జేఆర్ఎస్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, కోతి గుట్టలోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర మరియు స్టోర్ ప్రాంతంలో తాగు నీటి పైపులకు వాల్వ్ వేయాలని ఆయన కోరారు. వార్డులో ఎలుగుబంటి సంచరిస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, వార్డులో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని 15వ వార్డు ఇంచార్జి కొండాపురం శ్రీనివాసులు కమీషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కేడిమి తిప్పేస్వామి, ప్రహ్లాద, గోవిందు, పైతోట శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కనేకల్ క్రాస్ నందు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం కనేకల్ క్రాస్ నందు గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి నూతన ఆలయం మరియు కలశ ప్రతిష్ట మార్చి 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు మూడు రోజుల కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు ఆలయ సభ్యులు తెలిపారు. కనేకల్ పరిధిలో ఉన్న కనేకల్ క్రాసింగ్ లోని రాయదుర్గం రోడ్డు నందు నూతనంగా నిర్మించబడిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం నందు మార్చి 15 శనివారం నుండి 17వ తేదీ సోమవారం వరకు నూతన దేవాలయం నందు విశేష పూజలు హెూమాలు మూల విగ్రహం అయినా శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ప్రతిష్ట కార్యక్రమం మరియు సర్వ దేవతల ప్రతిష్ట కార్యక్రమాలు మరియు ఆలయ రాజగోపురమునకు కలశ ప్రతిష్ట మరియు కుంభాభిషేక ములు నిర్వహించబడును. ఉదయం 10 గంటలకు భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తామని భక్తులందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా తమ వంతు సహకారాలు అందించాలని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ భక్తజన బృందం వారు తెలిపారు.

## రేషన్ అక్రమ రవాణాను.. పట్టుకోండి చూద్దాం

▸▸ మొదటి పేజీ తరువాయి



ఇతర ప్రాంతాలకి సరఫరా చేస్తున్నారు. ఈ విధంగా నెలకు కొన్ని వందల క్వింటాళ్లు సరఫరా చేస్తూ లక్షల్లో సంపాదిస్తున్నారు. ఇంత తతాంగం జరుగుతున్న అధికారులు మాత్రం మౌనంగా ఉన్నారు ఎందుకో. పట్టణంలోనే పకీరప్ప కాలనీ సమీపంలోని శివాలయం వెనక భాగంలో రెండు రోజుల కిందట ఇద్దరు వ్యక్తులు ఒక ఇంటి దగ్గర సేకరించిన బియ్యాన్ని ( ఏపీ 02 టిబి 3963) నెంబరు గల ఆటోలో తరలిస్తుండగా వారిని అడగగా మేము మిల్లు ఏరియాలో ఉన్నటువంటి హనుమంతు అనే వ్యక్తికి చెందిన వారని మమ్మల్ని అతడే పంపించారని వారు తెలిపారు.

**అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు - రమాదేవి, తహసీల్దారు**

**గుంతకల్లు:** రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు అన్న సమాచారం రావడంతో వెంటనే వెళ్లి చర్యలు తీసుకుంటున్నాము. ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తప్పవు. ఎక్కడైనా అక్రమంగా తరలిస్తున్నట్లు ఎవరికైనా తెలిస్తే సమాచారం ఇవ్వండి.

## చిన్నారి అంత్యక్రియలకు విరాళం అందించిన మురడి ఎంపీటీసీ తలారి గంగాధర్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మురడి గ్రామంలో విద్యుత్ షాక్ ఒక గురై ఆరు సంవత్సరాలు అర్పిత చిన్నారి బుధవారం మృతి చెందిన విషయం విధితమే. చిన్నారి కుటుంబానికి స్థానిక తెదేపా నాయకుడు ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ అంత్యక్రియలకు రూ. 10000 కుటుంబ సభ్యులకు అందించి ఓదార్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే సాయ సహకారాలు ఆలోచన చేసి కుటుంబానికి కూటమి ప్రభుత్వ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగప్ప తెదేపా నాయకులు చెన్న వీర, తమ్మేపల్లి జయరాం, గోపాల్, మాజీ ఎంపిటిసి పరంధామయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప తాండలో గుండెపోటుతో వ్యక్తి మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని తాండ గ్రామానికి చెందిన ధన సింగ్ నాయక్ (రాజు నాయక్, 54) గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ధన సింగ్ నాయక్ ఉపాధి హామీ కూలీ చేస్తూ కుటుంబం పోషించేవాడని, అతనికి భార్య లక్ష్మీదేవి, కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు. మృతి చెందిన వార్త తెలియడంతో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, నాయకులు శ్రీనివాసులు, రాములు నాయక్, ఉమ్లా నాయక్ తదితరులు వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## వెంకటాద్రి పల్లి గ్రామంలో ఆర్డిటి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి గ్రామంలో ఆర్డిటి సంస్థ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్ పి కోఆర్డినేటర్ రిజ్వానా, ప్రభుత్వ వైద్యలు, డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక, ఎంఐఎస్ కోఆర్డినేటర్ శాలిని, ఎంటీఎల్ భవాని, సిఈఓ హరీష్ ముఖ్య అతిథులుగా పాల్గొనగా మండల ఎఫ్‌పిఓ రామాంజనమ్మ, అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు, మహిళా సభ్యుల మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రతి సంవత్సరం మార్చిలో జరుపుకుంటామని, మహిళా దినోత్సవం మన జీవితాల్లో మహిళలను గౌరవించాలని, మరియు వారికి విలువ ఇవ్వాలని గుర్తు చేస్తుందని, మహిళా దినోత్సవాన్ని 1977 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి అధికారకంగా దీన్ని గుర్తించిందని, తర్వాతే ఇది ప్రపంచవ్యాప్తంగా వేడుకగా మారిందని, మహిళలకు సమాన హక్కులు మెరుగైన పని పరిస్థితులు మరియు సామాజిక న్యాయం కోసం మహిళలు చేసిన పోరాటాలను ఈ దినోత్సవం సూచిస్తుం దన్నారు. ఈ సమాజంలో మహిళను గౌరవంగా చూసుకోవడం మరియు విద్యా, ఉపాధి మరియు నాయకత్వంలో వారికి సమానం అవకాశాలు ఉండేలా చూసుకోవడం ఈ దినోత్సవ ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందన్నారు. మహిళలను తక్కువగా భావించరాదని, తల్లిదండ్రులు కూడా కొడుకులకు సమానంగా కూతుర్లను చూసుకోవాలని విద్యా, ఉపాధి రంగాల్లో సమానంగా చూసుకోవాలన్నారు. కొడుకులను, కూతుర్లను ఇద్దరిని సమానంగా చూసుకోవాలన్నారు. కూతురైన, కొడుకైన ఇద్దరు ఒకటేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సస్యమిత్ర కో కన్వీనర్ల శిరీష, లాలెమ్మ, సస్యమిత్ర గ్రూప్ మెంబర్లు మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## జనసేన ఆవిర్భావ సభ వేదిక ఏర్పాట్లలో భవాని రవికుమార్

**అనంతపురం మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహిస్తున్న తొలి ఆవిర్భావ దినో త్సవ కార్యక్రమాన్ని పిఠాపురంలో విజయోత్సవ సభగా నిర్వహించాలని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంకల్పించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీలో క్రియాశీలకంగా ఉన్న వారితో ప్రత్యేకంగా వివిధ విభాగాలకు సంబంధించి కమిటీలను ఏర్పాటు చేశారు. జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్‌కు ఆ కమిటీలో చోటు లభించిన విషయం తెలిసిందే. గత కొన్ని రోజులుగా పిఠాపురంలోనే ఉంటూ భవాని ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు. గురువారం పిఠాపురంలో సభ వేదిక ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు.

# అక్కడ పడగొట్టారు.. ఇక్కడ ప్రోత్సహించారు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

### ప్లానింగ్ డైరెక్టర్ ఆదేశాలు బేఖాతర్

అనంత నగర టౌన్ ప్లానింగ్‌లో జరుగుతున్న అక్రమాలపై 'మేజర్ న్యూస్' లో వస్తున్న కథనాలపై విజయవాడలోని ప్లానింగ్ డైరెక్టర్ నిజాయితీకి మారుపేరైన ఆ అధికారిణి స్పందించి ఆ సంబంధిత ప్లానింగ్ ఉన్నత అధికారికి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించినప్పటికీ బేఖాతరు చేయడం వెనుక ఆంతర్యం అవగతం కావడం లేదు. ఈమె వెనుక పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఏమైనా ఉందా అందువల్లే ఉన్నతంగా ఉన్నతాధికారి ఆదేశించినప్పటికీ బేఖాతర్ చేస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరి ఈ విషయంపై ఆ నిజాయితీ ప్లానింగ్ డైరెక్టర్ ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

### అక్కడ పడగొట్టారు ఇక్కడ వదిలేశారు!

అనంతనగరంలోని మూడవ డివిజన్‌లో ఏర్పాటు అయినా భారీ షెడ్డు నిర్మాణం పూర్తిగా అనధికారికం, అదేవిధంగా అరవింద్ నగర్ మొదటి క్రాస్ లో నగరపాలక నుండి అనుమతులు లేకుండా రోడ్డును, కాలువ స్థలాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసిన సెల్లార్ పూర్తి అనధికారికమే. అయితే మూడో డివిజన్లో ఎలాంటి రాజకీయ మద్దతు లేని ఆ అనధికారిక భారీ షెడ్ ను ప్లానింగ్ అధికారులు గురువారం మున్సిపల్ జెసిబి పెట్టి మరి తొలగించారు. అయితే అరవింద్ నగర్ లోనీ మొదటి క్రాస్‌లో రోడ్డు స్థలాన్ని ఆక్రమించి అనధి కారకంగా ఏర్పాటైన సెల్లార్ నిర్మాణం నగరంలోని ఓ ప్రముఖ మెడికల్ వ్యాపారిది కావడం ఈయన ఆర్థికంగా రూ. కోట్లలో లెక్కకు మించిన ఆస్తులు ఉండడంతో ఏమి చేయలేక రాజకీయ సాకులు చూపి స్థానిక ప్లానింగ్ అధికారులు ప్రోత్సహించారన్నది స్పష్టంగా కనిపించింది. అయితే అనంతనగర ప్లానింగ్ లో ఇంత భారీ స్థాయిలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నా కనీసం విచారించకుండా చర్యలు లేకుండా అదే మత్తులో జిల్లా ఏసీబీ, విజిలెన్స్ అధికారులు ఉండడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## వాహన చోదకులు రోడ్డు భద్రత నియంత్రణ చర్యలు పాటించాలి : ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణముతో పాటు పరిసర గ్రామాల్లో వాహన చోదకులు, ద్విచక్ర వాహనదారులు రోడ్డు భద్రత నియంత్రణ చర్యలు పాటించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు హెచ్చరించారు. గురువారం పట్టణంలో ఎస్సై జనార్ధన్ నాయుడు తన సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఆటో చోదకులు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని గుర్తు చేశారు. అతివేగం ప్రమాదకరమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ లైసెన్సులు కలిగి ఉండాలని, లైసెన్సులు లేని చోధకులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. అక్కడ పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పివి అనికేత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించి హెల్త్ అసిస్టెంట్ ఎం నాగరాజును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పోలీసులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి.. తరలి వెళ్లిన ఉరవకొండ జనసైనికులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నేడు పిఠాపురం కేంద్రంగా జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ఉరవకొండ నుంచి జనసైనికులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నుంచి పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి బయలుదేరుతున్న సందర్భంగా జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ గురువారం విలేకరులతో మాట్లాడారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవానికి పిఠాపురంలో పెద్ద ఎత్తున వసతులు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఆవిర్భావ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిగేందుకు జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసి వరుణ్ నాయకత్వంలో ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, జనసైనికులు భారీ ఎత్తున బయలుదేరుతున్నట్లు జనసైనికులు వెల్లడించారు.





# రాయల్‌గా ఇఫ్తార్ విందు

- ముస్లిం సోదరుల మనస్సు దోచుకున్న 40వ డివిజన్ కార్పొరేటర్ ది
- దగ్గరుండి పసందైన విందు వడ్డించిన మధు రాయల్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ముస్లిం సోదరులకు అతి పవిత్రమైనది రంజాన్ మాసం. ఎంతో ఉపవాసనిష్టలతో ఆ అల్లాను పూజించుకుంటారు. అంతటి ముస్లిం సోదరులకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఆదేశానుసారం 40వ డివిజన్ కార్పొరేటర్ నలబోలు లక్ష్మి, మధు రాయల్ దగ్గరుండి పసందైన ఇఫ్తార్ విందును వడ్డించి ముస్లిం సోదరుల మనస్సు ను దోచుకున్నారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం 40వ డివిజన్లోని ఆజాద్ నగర్ హుస్సేన్ మసీదులో జరిగింది. ఈ కార్యక్రమానికి నగరంలోని పలువురు ముస్లిం పెద్దలు, పలువురు నగర ప్రముఖులు హాజరయ్యారు.

## విద్యుత్ తీగల నుండి మా ప్రాణాలను రక్షించండి



**నార్పల, మేజర్ న్యూస్ :** నార్పల మండలం దుగుమర్రి గ్రామంలోని ఎస్సీ కాలనీలో చేతి కందే ఎత్తులో రహదారి మధ్యలో విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయి. ఈ దారిలోనే స్కూల్ పిల్లలతో పాటు స్కూల్ బస్సులు కూడా పోతుంటాయి. విద్యుత్తు తీగలతో ఎక్కడ ప్రమాదం సంభవాస్తుందోనని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ లైన్ల ఎత్తు పెంచి ప్రమాదాలను నివారించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఏఏఓ అరుణిమపై చర్యలు తీసుకోవాలి...

### విద్యుత్ శాఖ ఎస్ఈ కి ఎమ్మార్పీఎస్ వినతి...




**అనంతపురం మేజర్ న్యూస్:** విధి నిర్వహణలో తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పక్షపాత వైఖరి అవలంబించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేపీ నారాయణస్వామి డిమాండ్ చేశారు. గురువారం ఆయన విద్యుత్ శాఖ ఎస్ఈ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. విచారణలో జాప్యం చేయకుండా పారదర్శకంగా విచారణ పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. కిందిస్థాయి ఉద్యోగులు సిబ్బందిని వేధిస్తున్న ఆమెను తక్షణమే విధులనుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## నిర్దేశిత మెనూ అనుసరించి... మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలి

### వజ్రకరూరు మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప



**వజ్రకరూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిర్దేశిం చిన మెనూ ప్రకారమే డొక్కా సీతమ్మ మధ్యా హ్నం భోజన పథకాన్ని పక్కాగా అమలు చేయాల ని వజ్రకరూర్ మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప సూచించారు. మండల పరిధిలోని చాయాపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత బడి పిల్లలకు అందించేందుకు తయారైన మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. భోజన నాణ్యత, రుచి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యతతో పాటు రుచికరమైన భోజనం ప్రతిరోజు అందించాలని తెలిపారు. మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని భోజన ఏజెన్సీ నిర్వాహకులకు చెప్పారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో ఎలాంటి తేడాలు ఉన్నా సహించేది లేదని మండల విద్యాశాఖ అధికారి హెచ్చరించారు. అనంతరం ఐదవ తరగతి విద్యార్థుల గణిత ప్రక్రియలపై ప్రగతిని పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి పురోగతిపై సంబంధిత ఉపాధ్యాయురాలికి అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దొంగలను పట్టుకుని రూ.10.5 లక్షలు రికవరీ చేసినందుకు ఎస్సైని సన్మానించిన గ్రామస్తులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం సొల్లాపురం గ్రామం నందు మార్చి మూడో తేదీన శ్రీ రామాంజనేయ దేవా లయ సొమ్ము ను దుండగులు రూ. 12 లక్షలు దోచుకెళ్లారు. రాయదుర్గం సీఐ వెంకటరమణ కనేకల్ ఎస్సై నాగ మధు సిబ్బందితో కలిసి వారం రోజులు పాటు అహర్నిశలు శ్రమించి రూ. 10.5లక్షలు రికవరీ చేసి అప్పగించినందుకు కనే కళ్ళు పోలీస్ స్టేషన్ లో గురువారం సొల్లాపురం గ్రామస్తులు ఆలయ కమిటీ వారు ఎస్సై నాగమధుకు కానిస్టేబుల్ సురేష్‌కు శాలువా కప్పి పూల మాలతో ఘనంగా సన్మానిం చారు. పలువురు ఎస్ఐ నాగమధుకు ధన్యవాదములు తెలియజేశారు.






# వరుణ్ ఆధ్వర్యంలో జన ప్రభంజనంగా...

**పిఠాపురం విజయోత్సవ సభకు తరలివెళ్లిన జన శ్రేణులు...**

**భారీ వాహనాలు.. బస్సులలో సమరోత్సాహం**

**నంద్యాలలో భోజనం.. పిఠాపురం కళ్యాణమండపంలో బస అల్పాహారం ఏర్పాటు**

**టీసి వరుణ్ ఆదేశాలతో ఆయా నియోజకవర్గాలకు నాయకత్వం వహించిన ఇన్చార్జీలు..**




అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఎన్నో అవరోధాలు.. అవమానాలు.. వైరి వర్గాల అవహేళనలు... దశాబ్ద కాలానికి పైగా ఎదురొచ్చిన కష్టాలను అధిగమించి కూటమి ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన జనసేన నిర్వహిస్తున్న 12వ ఆవిర్భావ దినోత్సవం విజయోత్సవ సంబరాన్ని సంతరించుకుంది. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందు కు ఆ పార్టీ అధిష్టానం సంకల్పించింది. అందులో భాగంగా అనంతపురం పార్లమెంట్ సమన్వయ కర్తగా అనంతపురం జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్ కు క్రియాశీలక బాధ్యతలు అప్పగించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధార్యంగా టీసీ వరుణ్ అనంతపురం పార్లమెంట్ లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్న జన సైనికులను మమేకం చేశారు. ఆయా నియోజకవర్గాల ఇన్చార్జిలకు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు ఇచ్చారు. మండల అధ్యక్షులు చొరవ చూపాలని సూచించారు. ఈ విజయోత్సవ సభకు వచ్చేందుకు ఆసక్తి ఉన్న ప్రతి జన సైనికునికి వాహన సదుపాయం కల్పిస్తామని వరుణ్ చెప్పడంతో వేలాదిగా తరలివచ్చేందుకు జన శ్రేణులు ముందుకు వచ్చారు.




### భారీ వాహనాలు.. బస్సులలో తరలిన శ్రేణులు..

జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ విజయోత్సవ సభకు తరలివచ్చేందుకు ఆసక్తిగా ఉన్న ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకునేలా ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, భారీ సంఖ్యలో కార్లు, తుఫాన్ క్రూజర్లు, బస్సులలో ఏడు నియోజకవర్గాల నుండి తరలివచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు. వివిధ నియోజకవర్గాల నుండి కదిలిన వాహనాలు అనంతపురం జిల్లా శివారులోని బాటలో సుంకలమ్మ దేవాలయం వద్ద కలిశాయి. అక్కడనుండి వాహన శ్రేణిగా కదులుతూ పిఠాపురం చేరుకున్నాయి.

### నంద్యాలలో భోజనం.. పిఠాపురం కళ్యాణమండపంలో బస..

వందలాది వాహనాలు, బస్సులలో కదిలిన జన సైనికులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకూడదన్న ఉద్దేశంతో టీసీ వరుణ్ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం నుండి బయలు దేరిన జనసైనికులకు రాత్రి నంద్యాలలో భోజన సదుపాయం కల్పించారు. పిఠాపురం చేరుకోగానే అక్కడ ఉండేందుకు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో కళ్యాణ మండపం బుక్ చేశారు. అదేవిధంగా అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. అనంతపురం జనసైనికులలో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బృంద సభ్యులను ఆదేశించారు. ఆయా వాహనాలకు, బస్సులకు బాధ్యతలు తీసుకొనేలా ఏర్పాటు చేయడం పట్ల జన సైనికులు హర్షం వ్యక్తం చేశారు.

### జన జన జనసేన మార్మోగిన నినాదాలు..

జనజన జనసేన.. జై పవన్ కళ్యాణ్.. పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి... టీసి వరుణ్ జిందాబాద్ నినాదాలు మార్మోగాయి. సమరోత్సాహంతో విజయోత్సవ సభకు కదిలిన శ్రేణులలో గత పది సంవత్సరాల్లో పడిన కష్టానికి ప్రతిఫల సంబరం కనిపించింది.

# భయపెట్టేస్తోంది..

- జిల్లాలో పెరుగుతున్న క్యాన్సర్ బాధితులు
- కొనసాగుతున్న ఇంటింటా సర్వే...
- వందల సంఖ్యలో బయటపడుతున్న అనుమానిత కేసులు
- 170 మందికి పైగా నిర్ధారణ
- క్యాన్సర్ కు ఆహారపు అలవాట్లు కూడా కారణం
- ఏప్రిల్ 30 వరకు సర్వే కొనసాగింపు




ధర్మవరం మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లాలో చాపకింద నీరులా క్యాన్సర్ భయపెట్టేస్తోంది. క్యాన్సర్ బాధితులను గుర్తించేందుకు గత నెల నుంచి వైద్య శాఖ ఇంటింటా సర్వే నిర్వహిస్తోంది. ఏప్రిల్ 30 వరకు ఈ సర్వే కొనసాగుతుండగా ఇప్పటికే విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. జిల్లాలో 18 ఏళ్ల పైబడిన వారు 1542016 మంది ఉన్నారు. నెల రోజులుగా దాదాపు 600 దాకా వైద్య బృందం క్యాన్సర్ బాధ్యులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటివరకు సర్వే చేసి దాదాపు 682624 మందికి స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేశారు. ఈ సర్వేలో ప్రధానంగా బిపి, షుగర్, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఇప్పటికీ వందల సంఖ్యలో క్యాన్సర్ అనుమానుతుల కేసులు బయటపడ్డాయి. ఇప్పటికే 60 శాతం సర్వే పూర్తి కాగా మిగిలిన సర్వే పూర్తయ్యే నాటికి మరింత అనుమానితుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని వైద్య ఆరోగ్యశాఖ పేర్కొంటుంది. ఇవన్నీ అనుమానిత కేసులు మాత్రమే. వైద్యులు పూర్తిస్థాయిలో మరిన్ని పరీక్షలు నిర్వహిస్తే కానీ క్యాన్సర్ బాధితులు ఎంతమంది ఉన్నారు అనేది వాస్తవ సంఖ్య బయటపడే అవకాశం ఉంటుంది. జిల్లాలో ఇప్పటిదాకా 170 మంది దాకా క్యాన్సర్ పేషెంట్లు ఉన్నట్లు వైద్య ఆరోగ్యశాఖ నిర్ధారించింది.

### క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రభుత్వం అప్రమత్తం..

క్యాన్సర్ బాధితుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుండడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తోంది . ఇందులో భాగంగా సత్య సాయి జిల్లాలో కూడా గత ఒకటిన్నర నెలలుగా పరీక్షలు నిర్వహిస్తోంది. తొలి దశలో క్యాన్సర్ లక్షణాలు గుర్తిస్తే నయం చేయగలిగే అవకాశం ఉండడంతో ప్రభు త్వం వీటిని ప్రత్యేకంగా తీసుకొని పరీక్షలకు ఉపక్రమిం చింది. స్క్రీనింగ్ పరీక్షల ద్వారా హైపర్ టెన్షన్ రోగులు 27, 503 మంది డయాబెటిస్ బాధితులు 18450 మంది పై రెండు ఉన్నవారు దాదాపు 35000 పైగా ఉన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల ద్వారా బ్రెస్టు క్యాన్సర్ 39 మందికి సర్వైకల్ క్యాన్సర్ 83 మందికి ఓరల్ క్యాన్సర్ 48 మందికి ఉన్నట్లు వైద్య సిబ్బంది గుర్తించారు. జిల్లాలో పూర్తి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తే మరింత మంది బాధితుల సంఖ్య బయటపడే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. సర్వే ఆధారంగా వివి ధ రకాల క్యాన్సర్ బాధితులు ఇప్పటివరకు 174 మంది ఉన్నారని అధికారులు పేర్కొంటున్నారు. కదిరి, హిందూ పురం, ధర్మవరం, పెనుగొండ ప్రాంతాలలో క్యాన్సర్ బాధితుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు సమాచారం వీరంతా కర్నూలు, బెంగళూరు, హైదరాబాద్ ప్రాంతాలలో చికిత్సలు చేయించుకుంటున్నారు.

### నయం కావాలంటే మొదటి దశలోనే గుర్తించాలి..

క్యాన్సర్ వ్యాధి నయం కావాలంటే ప్రాథమిక దశలోని గుర్తించడం వల్ల సాధ్యమవుతుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఆలస్యంగా గుర్తిస్తే ఇది ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు. శరీరంలో ఏ భాగంలో నైనా క్యాన్సర్ రావచ్చని శరీరంలో కణాలు అదుపు లేకుండా పెరిగే స్థితి క్యాన్సర్ కు దారితీ స్తోంది. ప్రపంచ ఆరోగ్య గణాంకాల ప్రకారం అత్యధిక మరణాలకు క్యాన్సర్ కారణం. పురుషులలో ఊపిరితి త్తులు ప్రోస్టేట్ కడుపు లివర్ నోటి క్యాన్సర్ ఎక్కువగా వస్తాయి. మహిళల్లో బ్రెస్టు, పోలా రెక్టార్, ఊపిరితిత్తులు, గర్భాశయం, థైరాయిడ్ క్యాన్సర్ కనిపిస్తుంటాయి. దేశంలో 40 లక్షల మంది దాకా క్యాన్సర్ వ్యాధితో మృతి చెందినట్లు ఇటీవల గణాంగణాంకాలు చెబుతున్నాయి. మంచి వైద్యం వాటితో పాటు ఆ రోగాన్ని ధైర్యంగా ఎదుర్కోవడం ద్వారా క్యాన్సర్ నుంచి బయటపడవచ్చు అని వైద్య నిపుణులు తెలియజేస్తున్నారు.

### క్యాన్సర్ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయంటే...

జ్వరం, అధిక రక్తస్రావం, ఆహారం మింగడం కష్టంగా మారడం, విపరీతమైన అలసట, ఆగకుండా దగ్గు రావటం, గొంతు బొంగురు పోవడం, అతిగా బరువు తగ్గిపోవడం, ఆకలి మందగించడం, శరీరంపై కొత్త మచ్చలు రావడం, వాటిలో మార్పు రావడం, గాయాలు నయం కాకపోవడం, మూత్ర విసర్జన సమయంలో నొప్పి, మూత్రంలో రక్తం రావడం వంటి లక్షణాలు కనిపిస్తే క్యాన్సర్గా అనుమానించాలి. ఈ లక్షణాలు కనిపిస్తే వైద్యులను వెంటనే సంప్రదించాలి.

### క్యాన్సర్ బాధితుల్లో మహిళలే అధికం....

జిల్లాలో ప్రభుత్వ వైద్య సిబ్బంది నిర్వహించే స్క్రీనింగ్ టెస్టుల ద్వారా ఇప్పటివరకు బయటపడిన క్యాన్సర్ కేసులు 170 మంది దాకా ఉండగా ఇందులో మహిళలు ఏకంగా 110 మంది దాకా ఉన్నారు. రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ బారిన పడి ఎక్కువమంది ఈ వ్యాధి గురవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. పట్టణ ప్రాంతాలలో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలలో క్యాన్సర్ బాధితుల సంఖ్య తక్కువగా ఉంది. పట్టణ ప్రాంతాలలో కూర్చొని పనిచేసే వారికి స్థూలకాయం కారణంగా క్యాన్సర్ వస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. బాల్య వివాహాలు, పిల్లలకు పాలు ఇవ్వకపోవడం తదితర కారణాలతో రొమ్ము క్యాన్సర్ వస్తుందని అంటున్నారు. సరైన వ్యాయామం చేయకపోవడం రుతుక్రమం సక్రమంగా లేకపోవడం వంటి కారణాలతో గర్భాశయ కేసులు పెరుగు తున్నాయి.

### ఆహారంలో విపరీతమైన రసాయనాలు వాడటం...

మనం భుజించే ఆహారంలో విపరీతంగా రసాయన మందులు వాడకం కూడా క్యాన్సర్ కు ప్రధాన కారణం అవుతుంది. పంటలకు అధిక మోతాదులో రసాయనమందులు, ఎరువులు వాడటం, కలుపు గడ్డిని నివారించడానికి రసాయనాలు వాడటం కారణంగా క్యాన్సర్స్ సోకే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లోను, హోటల్స్ లో రుచికోసం టేస్టింగ్ సాల్ట్ అధిక మోతాదులో వాడటం వాటిని ఆకర్షించేందుకు రంగులను వాడటం ప్లాస్టిక్ వస్తువులలో వేడి ఆహార పదార్థాలను తీసుకోవడంతో పాటు గుట్కా, ధూమపానం, మద్యం తాగే వారిలోనూ ఎక్కువ మంది క్యాన్సర్ బారిన పడుతున్నట్లు వైద్యులు గుర్తించారు.

### అవగాహన కల్పిస్తున్నాం...

పైరోజ్ బేగం డిఎంఅండ్హెచ్ఓ



క్యాన్సర్లు మొదటి దశలోనే గుర్తించగలిగితే వాటిని అదుపు చేసే అవకాశం ఉంటుం ది. క్యాన్సర్ తో కృంగిపోకుం డా ఆత్మవిశ్వాసంతో ముందు కు సాగాలి. మన జీవన విధానం ఆహారపు అలవా ట్లతో క్యాన్సర్ సోకుతుంది. జిల్లాలో గొంతు, రొమ్ము గర్భాశయ క్యాన్సర్ బాధితులకు మొదటి దశలోనే గుర్తించి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపడుతున్నాం. క్యాన్సర్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం.

## ఆర్డిటి స్కూలుకు ఫ్యాన్లు వితరణ చేసిన ఎస్ఐ



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలోని బుచ్చయ్య గారి పల్లి గ్రామంలో పల్లె నిద్ర చేయడానికి వెళ్లిన పోలీసులకు ఎస్సీ కాలనీ నందున్న ఆర్డిటి ఫాదర్ ఫెరర్ విద్యాలయం లో ఫ్యాన్లు లేక ఇబ్బంది పడుతున్నారని కాలనీవాసులు డిఎస్పి విజయ్ కుమార్ దృష్టికి తెలపడంతో డీఎస్పీ ఆదేశాల మేరకు బుక్కపట్నం ఎస్ఐ కృష్ణమూర్తి ఫ్యానులను వితరణ చేశారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ మరియు బుచ్చయ్య గారి పల్లి ఎస్సీ కాలనీ వాసులైన గంగులప్ప కెసాపురం వెంకట్రాముడు పోతలయ్య, ఆటో వెంకట్రాముడు వైయస్ నారాయణ తదితరులకు ఎస్సై చేతుల మీదుగా అందజేశారు

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కెఎస్ఆర్టిసి బస్సు..

### - చిన్నారులకు తీవ్ర గాయాలు.





మడకశిర, మేజర్ న్యూస్ : కె ఎస్ ఆర్ టి సి బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యం,అతివేగం వలన మడకశిర ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు అనేకం. గత రెండు వారాలలో రోడ్డు ప్రమాదాలలో రెండు కేసు ఆర్టిసి బస్సులు మడకశిర పోలీస్ స్టేషన్లో దర్శనమివ్వడం విశేషం.. తాజాగా గురువారం పట్టణ పరిధిలోని మధుగిరి ప్రధాన రహదారిలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల వద్ద నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని కె ఎస్ ఆర్ టి సి ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అందించిన వివరాల మేరకు రోళ్ల మండలం కొడగార్లగుట్ట గ్రామానికి చెందిన సన్నలింగ కుమార్తె ప్రార్థన (3) కు ఆరోగ్యం బాగాలేకపోవడంతో మడకశిర లోని ప్రభుత్వ ఆసుపత్రి కి తండ్రి సన్నిలింగప్ప తన ద్విచక్ర వాహనం లో తీసుకొచ్చే క్రమంలో రహదారి పక్కన ఉన్నా చెరుకు రసం తాగడానికి ద్విచక్ర వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి ఇద్దరు పిల్లలను ద్విచక్ర వాహనం లోనే కూర్చోపెట్టి చెరుకు రసం తీసుకొచ్చే సమయంలో. మధుగిరి నుంచి పావగడ వైపు వెళు తున్నా కెఎస్ఆర్టిసి బస్ ద్విచక్ర వాహనాన్ని డీ కొనడంతో ప్రార్థన కుడి కాలు పూర్తిగా దెబ్బతింది. కుమారుడు గోకుల (10) తలకు గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు.

## కన్నుల పండువగా కనుమ లక్ష్మీ నరసింహుడి కళ్యాణోత్సవం

### - కళ్యాణ్ ఉత్సవంలో పాల్గొన్న అధిక సంఖ్యలో భక్తులు



చిలమత్తూరు, మేజర్ న్యూస్: శ్రీ కనుమ లక్ష్మీ నారసింహుని కళ్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయం నందు స్వామి వారి వివాహ వేడుక అత్యంత వైభవంగా ఆలయ అర్చకులు మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. శ్రీమన్నారాయణ వివాహ వేడుకను కనులారా వీక్షించాలని.. స్వామి వారి వివాహాన్ని వీక్షించిన సర్వపాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. స్వామివారి, అమ్మవార్ల కల్యాణోత్సవం సందర్భంగా వివిధ రకాల పుష్పాలంకరణ లు గావించారు. స్వామి వారి వివాహ మహోత్సవం తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వివాహ వేడుకలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## మెగా డీఎస్సీ ఆన్లైన్ ఉచిత శిక్షణపై అభ్యర్థులకు అవగాహన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా బిడీ స్టడీ సర్కిల్ సంచాలకులు సుమన జయంతి ఆదేశాల మేరకు డీఎస్సీ పరీక్ష రాయనున్న విద్యార్థులకు ఆన్లైన్ శిక్షణ తరగతులపై స్టడీ సర్కిల్ సిబ్బంది గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న సెంట్రల్ లైబ్రరీ లో పోటీ పరీక్షలకు డీఎస్సీ ఆన్లైన్ ద్వారా ఉచిత శిక్షణ ద్వారా పొందే లాభాలను వివరించారు. రైతు బజార్ వద్ద ఉన్న మహిళ గ్రంథాలయంలో విద్యార్థులకు బీసీ స్టడీ సర్కిల్లో దరఖాస్తు ఎలా చేయాలి అని, ఆన్లైన్ శిక్షణ తరగతులు ఎలా ఉపయోగించుకోవాలి అని తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవీంద్ర, అకౌంటెంట్ వెంకటసుబ్బయ్య, లైబ్రరీ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ జయప్రకాష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమంత వాహనంపై విహరించిన శ్రీవారు

### - గోవింద నామస్మరణ చేస్తూ.. స్వామివారిని దర్శించుకున్న భక్తులు



కదిరి, మేజర్ న్యూస్ : లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి శ్రీవారు హనుమంత వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆచార్య రిత్వికులు నిర్వహించి యాగశాలలో నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం స్వామి వారిని మంటపోత్సవానికి తీసుకొచ్చారు. అనంతరం స్వామివారిని తూర్పు రాజగోపాల్ కిందకు తీసుకొచ్చి మహా మంగళ హారతి ఇవ్వగా.. భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. హనుమంత వాహనంపై శ్రీవారిని దర్శించుకున్న సకల పాపాలు తొలుగుతాయని భక్తుల విశ్వాసం. స్వామివారి ఊరేగింపు ముందు భక్తులు, కళాకారులు భక్తి గీతాలను ఆలపిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థాయి కమిషనర్ వెండి దండి శ్రీనివాసరెడ్డి ఆలయ అర్చకులు పాల్గొన్నారు. కదిరి పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవం ముగిసే వరకు ఎస్సైలు, పోలీసులు, మహిళా కానిస్టేబుల్ చేపట్టారు.



## కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు..



పుట్టపర్తి. మేజర్ న్యూస్:తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు గురువారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోఘనంగా జరిగాయి. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత మొల్లమాంబ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. డిఆర్ఓ విజయ సారథి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, పలువురు శాలివాహన సంఘం నాయకులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ చరిత్రలో మొల్లమాంబ జీవితానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. 16 వ శతాబ్ద కాలానికి చెందిన కవయిత్రి మొల్లమాంబ రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు కవయిత్రిగా చరిత్రలో గుర్తింపబడ్డారన్నారు. జాతికి చేసిన వీరి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మొల్లమాంబ జయంతి నిర్వహించడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు కొత్తచెరువు, ముదిగుబ్బకు చెందిన బీసీ హాస్టల్ విద్యార్థినీలు దేవిప్రియ, ఆహాల్యాలు మొల్లమాంబ జీవిత విశేషాలపై పలు ఘట్టాలను కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షులు వెంకటనారాయణ లింగన్న లు పాల్గొన్నారు.

## శ్రీ శివ చిన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

### - పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే, తల్లి జేసీ ఉమారెడ్డి

యాడికి మేజర్ న్యూస్: యాడికి పట్టణంలో వెలసిన శ్రీ శివ చెన్నకేశవ స్వామి ఆల బ్రహ్మోత్సవాల్లో తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా జేసీ అష్మిత్ రెడ్డి, మాతృమూర్తి జేసీ ఉమా రెడ్డి తో పాటు స్వామి వార్లకు శాస్త్రోక్తంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. స్వామి దర్శనం అనంతరం అర్చకులు వేద మంత్రచరణతో వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనానికి తరలివచ్చిన భక్తులను ఆయన పలకరించారు. ఆలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు దుర్గాప్రసాద్, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు, యాడికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, జెసి అనుచరులు, జెసి అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

### - మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ

### - అన్న క్యాంటీన్ పరిశీలన

తాడిపత్రి మేజర్ న్యూస్: ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి అంటూ మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ పట్టణ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణం లో పలుచోట్ల బుధవారం పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పట్టణంలోని 9 వార్డు నందు చెత్త సేకరణ వాహనాలను పర్యవేక్షించారు. వార్డులో ప్రజలతో మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్త,చెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని సూచించారు. చెత్త సేకరణ వాహనా లు వచ్చినప్పుడు చెత్త వెయ్యాలని తెలిపారు. త్రాగునీటి సరఫరా, నీటీ నాణ్యత పరీక్షలు అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. త్రాగునీటి సమస్యలు ఏమైనా ఉంటే మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.

### అన్న క్యాంటీన్ పరిశీలన

పేద ప్రజలకు పెడుతున్న భోజనాలను అక్కడ నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీ న్ లో ఎటువంటి అసౌకర్యం లేకుండా భోజనాలు అందించాలని అక్కడున్న సిబ్బందిని కమిషనర్ సబ్బి శివరామకృష్ణ ఆదేశించారు.



## సబ్సిడీ చేప పిల్లలు అందించినందుకు కృతజ్ఞతలు



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువులో సీడ్ స్టాకింగ్ కమిటీ ఆధ్వర్యంలో 40శాతం సబ్సిడీ 2లక్షల 77 వేల చేప పిల్లలు వదిలినట్లు మత్స్య శాఖ అభివృద్ధి జిల్లా అధికారి పక్కీరయ్య, తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ తమ కుటుంబాలను ఆదుకోవడానికి సబ్సిడీ చేప పిల్లలు అందించడం సంతోషకరమని తమ శాఖ తరుపున సబ్సిడీ చేప పిల్లలు రావడానికి సహకరించిన వారికి ప్రత్యేక కృతజతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శింగనమల మండలం బెస్త సంఘ అధ్యక్షులు బెస్త వెంకట నారాయణ,బెస్త సంఘం సెక్రటరీ బెస్త పాపారాయుడు,ఫిషర్ శాఖ అధికారి సుధాకర్, పలువురు మత్స్యశాఖ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పని గుంతలలో మొక్కలు నాటండి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా కొండగుట్టలలో ఉపాధి పనుల కోసం తీసిన గుంతలలో మొక్కలు నాటాలని పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడి విజయప్రసాద్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. కొత్తచెరువు గ్రామంలో గల నల్లగుట్ట దాదాపు 200 ఎకరాలు పైచిలుకు భూమి ఉందని ఆ ప్రాంతాన్ని సహజ అడవిగా మార్చుటకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోమని పిడి ని సంస్థ సభ్యులు కోరారు. ఆ ప్రాంతంలో శక్తివంతమైన ఎర్రమట్టి కలదు గుట్టలో ఇప్పటికే కరువు పనిక్రింద లెక్కలేనన్ని గోతులు తవ్వి ఉంచారనీ. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉపాధి పనులకు తీసిన గుంతలలో మొక్కలను నాటాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గంగాధర్, గోపాల్, యంగ్ ఇండియా సంస్థలో పనిచేసిన మనోహర్ ,రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పని ఒత్తిడి తగ్గించండి – ఎంపిడిఓకు కార్యదర్శుల వినతి



పరిగి మేజర్ న్యూస్: వివిధ రకాల సచివాలయం సర్వేలు ,గ్రామ పంచాయతీ కి సంబంధించిన పనుల టార్గెట్లతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఒత్తిడికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పని ఒత్తిడి తగ్గించేలా ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని పరిగి మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు అందరూ గురువారం ఎంపిడిఓ శ్రీధర్‌కి వినతి పత్రం సమర్పించారు.

## చలో పిఠాపురం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు, హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త చిలక మధుసూదన్ రెడ్డి గారి ఆదేశాలతో, పుట్టపర్తి నియోజకవర్గం సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో పుట్టపర్తి నియోజకవర్గం నుండి విజయకేతనం సభకి జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పుట్టపర్తి హనుమాన్ కూడలి నుండి పెద్దయెత్తున బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు బొగ్గరం శ్రీనివాసులు, పూల శివ ప్రసాద్, మేకలు ఈశ్వర్, మండల అధ్యక్షులు అంజినేయులు, రాము, గంగాద్రి, మల్లికార్జున, కరుణాకర్, హరి ప్రసాద్, నాగార్జున తదితర నియోజకవర్గ నాయకులు జనసైనికులు తరలివెళ్లడం జరిగింది

## వెబ్ పోర్టల్లో ఉచిత డిఎస్సీ కోచింగ్‌కు ఎంపికైన ఎస్సీ,ఎస్టీ అభ్యర్థుల జాబితా

### – వెబ్ఆప్షన్ ద్వారా అభ్యర్థులు కోచింగ్ సెంటర్లకు తమ ప్రాధాన్యతను తెలియజేయాలి

### – జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి.డి రాధిక

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల ద్వారా ఉచిత డిఎస్సీ శిక్షణ, వసతి, భోజన సదుపాయాల కోసం ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి ఎంపికైన అభ్యర్థుల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు హెచ్‌టిటిపిఎస్:// ఎండిఎఫ్‌సి.ఇన్ వెబ్ పోర్టల్లో ప్రదర్శించడం జరిగిందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ డి.డి రాధిక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. "జ్ఞానభూమి" పోర్టల్, మరియు హెచ్‌టిటిపిఎస్://ఎండిఎఫ్‌సి.ఇన్ వెబ్ పోర్టల్లో వెబ్ ఆప్షన్స్ సర్వీస్ ప్రారంభమయ్యాయని, ఉచిత డిఎస్సీ శిక్షణకు ఎంపికైన ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు ఈనెల 15లోపు వెబ్ ఆప్షన్స్ ద్వారా ఎంపెనెల్డ్ కోచింగ్ సంస్థలకు తమ ప్రాధాన్యతలను తెలియజేయాలని ఆమె తెలియజేశారు.

# ఎస్ఎస్ఎస్ సీమన్ కార్యక్రమం ప్రారంభం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జోగన్నపేట పంచాయతీ బొమ్మిరెడ్డి పల్లి లో గురువారం పశు సంవర్ధక శాఖ అధికారులు ఎస్.ఎస్.ఎస్. సీమన్ కార్యక్రమం ప్రారంభోత్సవాన్ని పశువైద్యాధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కన్వీనర్ రాజశేఖర్, జిల్లా అధికారులు విచ్చే శారు. ముందుగా పూజ కార్యక్రమం నిర్వహించి అధితులు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉచిత లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతన్నలకు అవగాహన నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో భాగంగా రైతన్నలకు వెయ్యి దూడల పెంపునతో ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా ముందుకు వెళ్లడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, పశువులు ఎదకు వచ్చిన సమయంలో రెండు సార్లు ప్రభుత్వం 1350 ఖర్చును భరిస్తూ రైతన్నలకు ఉచితంగా అందిస్తున్నదన్నారు. గ్రామ స్థాయిలో పశుసం వర్ధక శాఖ సిబ్బంది అందుబాటులో ఉండి సేవలను అందిస్తారని. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రాజశేఖర్ రైతన్నల సమస్యలన, ఇన్సూరెన్స్, గడ్డి పెంపకం, ఉచితం మందులు ,ఉచిత గడ్డి పంపిణీ అందుబాటు లోకి తేవాలని జిల్లా అధికారులతో పేర్కొన్నారు. ఉచిత సిమెన్ కు కృషిచేసిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమస్య పరిష్కారం కోసం వచ్చే రైతన్నల పట్ల మర్యాదపూర్వకంగా నేర్చుకోవాలని శాఖ అధికారులుకు తెలిపారు. కార్యక్రమం లో ఈవో డివిల్డిపి సుధాకర్, ఏడి శివప్రసాద్ రాజు, డాక్టర్ శ్రీకాంత్, ఆర్జీఎం డాక్టర్ శ్రీహర్ష, ఏహెచ్ఎలు. గంగులప్ప, మమత, భవ్య, సరోజ, రాజేశ్వరి, దశరథ్, సాయి కుమార్ రెడ్డి, రాహుల్ తో పాటు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

### హంద్రీనీవా పనుల ద్వారా రైతులు నష్ట పోకుండా

# యోగివేమన రిజర్వాయర్‌కు నీరు అందించాలి

**– ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలోని యోగి వేమన రిజర్వాయర్ తో పాటు అన్ని చెరువులకు హంద్రీనీవా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే లైనింగ్ పనుల కారణంగా రైతులు నష్టపోకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అధికారులకు సూచించారు. గురువారం ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిటాల శ్రీరామ్ మండల పరిధిలోని జిల్లేడు బండ వంక, యోగి వేమన రిజర్వాయర్, ముదిగుబ్బ సమీపంలోని హంద్రీనీవా కాలువ టన్నెల్ నో సందర్శించారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు చేపట్టడం వలన తీవ్రంగా నష్టపోతామని పలువురు రైతులు శ్రీరామ్ దృష్టికి తెచ్చారు. ఈ ప్రాంత రైతులు నష్టపోకుండా, కాలువలు, తూములు ఏర్పాటు చేసి చెరువులకు నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని పరిటాల శ్రీరామ్ వారికి హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని హంద్రీనీవా ఎస్సీ దృష్టికి తీసుకొని పోగా ఈ అంశాలన్నీ పరిగణలోకి తీసుకొని రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఎస్ ఈ హామీ ఇచ్చారు. కాలువ నవీకరణ, లైనింగ్ పనుల ద్వారా రైతులు నష్టపోకుండా, తూముల ద్వారా వంకలు, కాలువలకు నీరు వదలాలని తద్వారా ఈ ప్రాంతం లో భూగర్భ జల మట్టం పెరుగుతుంది. చెరువులు నిండడం వలన ఆయకట్టుకు పూర్తిగా నీరు అందుతుందన్నారు. నియోజకవర్గ రైతాంగ ప్రయోజనాల దెబ్బతినకుండా చర్యలు తీసుకుంటామని అలాగే సాగునీరు అందిస్తామని జలవనరుల శాఖా మంత్రి హామీ ఇచ్చారు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ప్రభాకర్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రమేష్ బాబు, బాబీ, త్రిలోక్, అశోక్ పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ



తలుపుల, మేజర్ న్యూస్ : తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు భక్తిశ్రద్ధల తో సరస్వతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరన్న మాట్లాడుతూ ఉన్నత విలువలతో కూడిన విద్యను అభ్యసించి విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను బాగా రాయగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది పరీక్షల సమయం ఎండలు తీవ్రతగా ఉన్నందు వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు విషయ వారిగా పరీక్షలు రాసినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యా యుల బృందం స్కూల్ కమిటీ చైర్మన్ ఎద్దుల రాముడు,పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులకు వైసీపీ మండల కన్వీనర్ లడ్డు ప్రసాదం వితరణ



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో గురువారం నరసింహ స్వామి ఆలయంలో కసుమ లక్ష్మీ నరసింహ స్వామి వివాహ కళ్యాణ మహోత్సవం వేడుక అత్యంత వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామి వారి వివాహ వేడుకలు పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేయడంతో పాటు.. వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ఎస్. రామకృష్ణారెడ్డి భక్తులకు లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారు. స్వామివారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగిందని.. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించారని.. మహోత్సవ వేడుకను తిలకించిన భక్తులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దిపి లక్ష్మీనారాయణ, ముకుందా రెడ్డి, శంకర్ రెడ్డి ,బాలచందర్ రెడ్డి, బాబు ,బాలాజీ రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయండి..

### – జనసేన నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాజకీయాల్లో 11 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహిస్తున్న జనసేన పార్టీ తొలి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉద్యమ స్ఫూర్తితో విజయవంతం చేయాలని జనసేన నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్ కోరారు. చలో పిఠాపురం కార్యక్రమంలో ప్రతి ఒక జన సైనికుడు అభిమాని పాల్గొని జన ప్రభంజనం లో భాగం కావాలన్నారు.

# ఊరూవాడా స్వచ్ఛత మార్గంలో పయనించాలి : కలెక్టర్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: స్వచ్ఛాంధ్ర, హరితాంధ్ర, ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ప్రతినెలా మూడో శనివారాన్ని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్ గా గుర్తించినందున, గత నెలలో మాదిరి ఈసారి కూడా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. వచ్చే శనివారం నిర్వహించాల్సిన కార్యక్రమాలపై కలెక్టర్ జిల్లాస్థాయి అధికారులు, ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స నిర్వహించారు. ప్రతినెలా ఒక ఇతివృత్తంతో స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని, ఈనెల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ప్రధాన అంశంగా కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రతి గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో స్వచ్ఛదివస్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రులు, పారిశ్రామిక యూనిట్లు, పాఠశాలలు, కాలేజీలు, బస్టాండ్లు, మార్కెట్ యార్డులు, ప్రభుత్వ కార్యాలయాలు ఇలా ప్రతిచోటా స్వచ్ఛతా పరిమళాలు వెల్లివిరియాలని,ఈ స్ఫూర్తి ఒక్కరోజుతో ఆగిపోకూడదని, స్వచ్ఛత అనేది మన రోజువారీ జీవితంలో భాగం కావాలని స్పష్టం చేశారు. స్వచ్ఛత ఔన్నత్యాన్ని చాటిచెప్పడంతో పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు వంటివి నిర్వహించాలన్నారు. ఏ రైతు బజారులోనూ పాలిథిన్ సంచులు కనిపించకూడదని,క్లాత్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించాలని ఆదేశించారు. ప్రతి శాఖా తమ పరిధిలో స్వచ్ఛతా ప్రమాణాలను చేరుకునేలా కృషిచేయాలని, చేపట్టిన కార్యక్రమాల వివరాలను స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర యాప్ లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో పాటు పంచాయతీరాజ్, వైద్యారోగ్యం, పరిశ్రమలు, వ్యవసాయం ఇలా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలో రీసర్వే పక్కగా జరగాలని, రీసర్వేను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. మండలాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న గృహ నిర్మాణాల్లో అసంపూర్తి గృహ నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పిఎంఎవై 1.0 కింద ఇల్లు మంజూరై వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న బీసి, ఎస్సి, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందిస్తుందన్న సంగతిని లబ్దిదారులకు వివరించి, త్వరితగతిన పూర్తిచేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రెవిన్యూ సదస్సులు, రీ సర్వే గ్రామసభలో వచ్చిన విజ్ఞప్తులపై మండల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మొక్కుబడిగా పనులు పూర్తిచేయకుండా చట్టాలకు లోబడి ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు పనులు పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మ్యూటేషన్లు, అడంగల్ తదితర వాటిపై తక్షణమే స్పందించాలని, సమస్యలున్న చోట వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని హితవు పలికారు.

# యునెస్కో గుర్తింపు కోసం లేపాక్షి ఆలయంపై ప్రాథమిక నివేదిక

## - చరిత్రకారుడు మైనా స్వామి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా లేపాక్షి వీరభద్ర ఆలయ సముదాయానికి ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు తెచ్చేందుకు కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయని పర్యాటక నిపుణుడు, చరిత్రకారుడు మైనా స్వామి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రాథమిక నివేదిక సమర్పించారు. ఐక్యరాజ్యసమితి యునెస్కో. గురువారం అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసిన చరిత్రకారుడు, కేంద్ర ప్రభుత్వం ద్వారా పారిస్‌లోని యునెస్కోతో సంప్రదింపులు ప్రారంభించడానికి నిపుణుల కమిటీని నియమించాలని అభ్యర్థించారు. వీరభద్ర స్వామి యొక్క కుడ్యచిత్రం ఆసియాలోనే అతి పెద్దదిబీ ప్రపంచంలోనే అతిపెద్ద ఏకశిలా ఎద్దు (నంది విగ్రహం)బీ ఎత్తైన నాగలింగంబీ నాట్య మండపంలోని నిలువు శిల్పాలుబీ అద్భుతమైన



మ్యూరల్ పెయింటింగ్ ప్యానెల్లుబీ మరియు కల్యాణమండపంలోని అత్యంత అందమైన శిల్పాల వివరాలను ఛాయాచిత్రాలతో పాటు ప్రాథమిక నివేదికలో పొందుపరిచారు.లేపాక్షిని యునెస్కో వారసత్వ ప్రదేశాల జాబితాలో చేర్చినట్లయితే, అది ఈ ప్రాంతం యొక్క ప్రకృతి దృశ్యాన్ని సమూలంగా మార్చివేస్తుంది మరియు ఉపాధి అవకాశాలను పెంచుతుంది" అని పర్యాటక నిపుణుడు మరియు చరిత్రకారుడు మైనా స్వామి చెప్పారు. లేపాక్షి ఆలయ సముదాయానికి యునెస్కో గుర్తింపు వచ్చేలా కృషి చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వివరించారు. నిపుణుల బృందాన్ని నియమించడం యునెస్కో సంప్రదింపుల ప్రక్రియలో మొదటి దశ. టెంపుల్ టూరిజం అభివృద్ధికి మైనా స్వామి చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి అభినందించారు. ఆలయ టూరిజం సర్క్యూట్‌ల విశిష్టత, టూరిజం అభివృద్ధికి గల అవకాశాలకు సంబంధించి గత ఏడాది ఆగస్టులో చరిత్రకారుడు శ్రీ స్వామి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నివేదిక సమర్పించారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

## - కలెక్టర్ వినోద్ కుమార్

గుత్తి, మేజర్ న్యూస్ : వేసవికాలం తాగునీటి సమస్యలు తలెత్తకుండా బోర్లు మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ వినోద్ కుమార్ అధికారులను అదేశించారు. గురువారం స్థానిక వార్డు జేడ్ వీరారెడ్డి కాలనీ బసినేపల్లి గ్రామంలో కలెక్టర్ పర్యటించారు. ఈ కొత్త కాలనీలో బోర్లను పరీశీంచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు తాగునీరు సంక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాటికి సంబంధించి బోర్లు మరమ్మత్తులు చేయించి తాగునీరు అందించాలన్నారు. అంతేకాకుండా కాలనీలోని పలు సమస్యలను కాలనీ వాసులు కలెక్టర్ దృష్టి కి తీసుకేళ్లాగా వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, కమీషనర్ జబ్బర్ మీయా, తహాశీల్దార్ డి ఓబు లేసు, డిప్యూటీ తహాశీల్దార్ సూర్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగను చేసుకోండి: ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలందరికీ హెూలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ.శుక్రవారం, రంగుల పండుగ హెూలీ వేడుకలను జిల్లా ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఆనందంగా చేసుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. హెూలీ పండుగ సందర్భంగా ఎవరు ఎటువంటి గొడవలు అల్లర్లు సమస్యలు జోలికి వెళ్లకుండా ఈ వేడుకలు జరుపుకోవాలని. జిల్లాలోని ముఖ్యమైన, పట్టణాలు ప్రదేశాలు కాలనీలు రహదారులపై పోలీసుల సీసీ కెమెరాలు ఉండటం తో పాటు డ్రోన్లు కూడా వినియోగిస్తామని తెలియజేశారు బహిరంగా ప్రదేశాలు లో వ్యక్తులు స్వేచ్ఛకు భంగం కలిగేలా ప్రవర్తించరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు, సైలెన్సర్లు తొలగించి పెద్ద శబ్దాలు చేసుకుంటూ వెళ్ళరాదని సూచించారు.హెూలీ పండుగ సందర్భంగా కలుషిత మైనలి,ప్రమాదకరమైన రంగులు వినియోగించవద్దని పర్యావరణ హితమైన వాటిని వాడాలన్నారు. ఇతరులకు ఇబ్బందులు కలిగిం చకుండా ఉత్సాహంగా ప్రశాంత వాతావరణంలో ఈ వేడుకలు జరుపుకోవాల న్నారు. ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మహిళలను వేధింపులకు గురిచేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# దేవాలయాలను అభివృద్ధి చేయాలని మంత్రికి విన్నవించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలం గూగూడు కుళాయిస్వామి ఉత్సవాలు, శింగనమలలోని శ్రీ ఋష్యశృంగమహాముని దేవాలయం, బుక్కరాయసముద్రం మండలంలోని దేవరకొండ కొండమీ దరాయుడి దేవాలయాల అభివృద్ధికి తగిన నిధులు కేటాయిం చాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతిపత్రం అందించారు.నియోజకవర్గ పరిధిలోని గూగూడు కుళాయిస్వామీ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుండి స్వామివారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారని, ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేసి పర్యాటక పుణ్యక్షేత్రంగా గుర్తింపు తీసుకరావాలని కోరారు.శింగనమల మండలంలోని పురాతన చరిత్ర కలిగి శ్రీ ఋష్యశృంగ మహాముని దేవాలయానికి రోడ్డు సౌకర్యం కల్పించి గుడి అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని దేవరకొండ కొండమీదరాయుడి దేవాలయాలలో ఇటీవల దక్షిణ భారతదేశంలోని అరుణాచాల అఖండ జ్యోతి తర్వాత మొట్ట మొదటి సారిగా అఖండ జ్యోతి ఏర్పాటు చేయబడిందని తెలి పారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో దేవాలయ భూమికి సంబంధించి అక్రమణలు తొలగించి, భక్తులకు గిరి ప్రదర్శన కొరకు సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు. పురాతన దేవాలయాల సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు.

# స్థలం మీరే ఇచ్చారు..మీరు కట్టించాల్సిందే!!

**-లేదంటే మీ అక్రమాలన్నీ బయటపెడతా**
**-మీ బినామీ పట్టాలన్నీ నా దగ్గర ఉన్నాయన్న విషయాన్ని మరచిపోవద్దు**
**-ప్లంబర్స్ కు వైసీపీ నాయకుడు హుకుం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఏకపక్షంగా మీకు సహకరించినందుకు పట్టాఇచ్చారు. అందులో మీరే నిర్మాణం చేయాల్సి ఉంటుంది. లేదంటే మీఅవినీతి బాగోతం బయటపెట్టడమే కాకుండా మీరు అక్రమంగా పొందిన పట్టాలన్నీ నా దగ్గరే ఉన్నాయన్న విషయాన్ని మరచిపోవద్దు. మీ అక్రమాలు బయటపడకుండా ఉండాలంటే నాకు ఇచ్చిన స్థలంలో నన్ను కట్టనీయకుండా టీడీపీ నాయకులు అడ్డుపడుతున్నారు. అందులో మీరే ఖర్చు పెట్టి తిరిగి నిర్మాణం పూర్తి అయ్యేలా చూస్తే తప్పా మీ అక్రమాలను బయటపడనీయకుండా మీ పటాలు మీకు ఇస్తానంటూ వైసీపీకి చెందిన ఓ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ భర్త ప్లంబర్స్ కు హుకుం జారీచేసినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో తమ అవినీతి అక్రమాలు ఎక్కడ బయటపడతాయో నన్న ఆందోళనతో ప్లంబర్ యూనియన్ లోని ముగ్గురు వ్యక్తులే టిడిపిలోని కొందరిని మేనేజ్ చేసుకుని ఆ స్థలంలో నిర్మాణానికి పనులు చేపడుతున్నట్లు తెలుస్తోంది. వీటిని బట్టి చూస్తే 650-2 సర్వే నెంబర్ లో ఏ స్థాయిలో అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయో చెప్పకనే తెలుస్తోంది.

**ఆందోళనలో ప్లంబర్స్...**

ప్లంబర్ లోని కొందరు యూనియన్ నాయకులు చేసిన అవినీతి అక్రమాల వల్ల నిజమైన ప్లంబర్స్ కు కూడా చిక్కుల్లో పడే పరిస్థితి ధర్మవరం పట్టణంలో చోటు చేసుకుంది. అందుకు ప్రధాన కారణం గత ప్రభుత్వ హయాంలో న్యాయం జరుగుతుందని ప్లంబర్ అంతా కలిసి వైసిపి నాయకులను ఆశ్రయించడమే. ఆ వైసీపీకి చెందిన బడన్నపల్లి కేశవరెడ్డి ఆ భూమి యజమానులకు ప్లంబర్స్ కు మధ్యవర్తి వహించినందుకు కోటి రూపాయలు విలువ చేసే స్థలాన్ని ప్లంబర్ యూనియన్ నాయకులు తన అత్త పేరిట నజరానగా ఇచ్చినట్లు తెలుస్తోంది. తన అధికారాన్ని అడ్డు పెట్టు కున్న బడన్నపల్లి కేశవరెడ్డి మాత్రం అధికారికంగా, అనధికారికంగా పొందిన పట్టాలన్నీ ఇప్పటికీ తన వద్దనే ఉంచుకున్నట్లు ప్లంబర్స్ ద్వారా తెలుస్తోంది. మంజూరైన పట్టాలన్నీ ఇవ్వాలని ప్లంబర్ యూనియన్ లోని ముగ్గురు వివాదాస్పద నాయకులు సదర్ వైసీపీ నాయకుని ఆశ్రయించగా వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

**వైసిపి నాయకుని కాంప్లెక్స్ నిర్మాణానికి టిడిపి టిడిపి లోపాయి కారి సహకారం..**

వైసీపీలో టిడిపి నాయకులను తీవ్ర ఇబ్బందులకు మానసిక క్షోబకు గురి చేసిన వైసీపీ నాయకునికి కొందరు టిడిపి నాయకులు పూర్తిగా లోపాయ కారి సహకారం అందించడం పట్ల ఆ పార్టీలోనే తీవ్ర విమర్శలకు తావిస్తోంది. అవినీతి అక్రమాలకు పాల్పడిన కొందరు ప్లంబర్ అండగా నిలవడమే కాకుండా వారి కోసం తెలుగుదేశం పార్టీని పణంగా పెట్టి ఓ వైసీపీ నాయకునికి సహకరించడం పలువురుని ఇస్మయానికి గురిచేస్తోంది. ఆదాయం కోసం ప్రత్యర్థుల తో సైతం చట్టపట్టలేసుకుని తిరగడం అంటే ఇదేనేమో నని పలువురు విమర్శిస్తున్నారు.

# ప్రతి వ్యక్తి మూత్రపిండాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యులు డా సంకారపు నరసింహులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి వ్యక్తి మూత్రపిండాల (కిడ్నీ) విషయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకొని చక్కటి ఆరోగ్యం పొందాలని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యులు డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోతుకుంట రోడ్డులో గల నూతన ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్లో ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా సందర్శించారు. వీరి వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి కూడా ఉన్నారు. అనంతరం అక్కడ దయాలసిస్ జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. ఈ దయాలసిస్ కేంద్రంలో 22మంది దయాలసిస్ చికిత్స పొందుతున్న రోగులను వారు ఆరోగ్య విషయంపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ బిపి షుగర్ వ్యాధిగ్రస్తులకే మూత్రపిండాల వ్యాధి అధికంగా వస్తుందని, ఈ రోగులకు రక్తనాళాలు దెబ్బతిని మూత్రపిండాల ద్వారా వడపోత చేసిన తర్వాత శక్తిని తగ్గిస్తాయని తెలిపారు. మలినాలు రక్తములో ఉండటం వలన మూత్రపిండాలు పనిచేయవు అని తెలిపారు. వ్యాధి బాధితులు సక్రమ వైద్య చికిత్స అందుకొని అదుపులో ఉంచుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు. ధర్మవరంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటువంటి దయాలసిస్ కేంద్రాన్ని నియోజకవర్గ ప్రజలకు ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఏర్పాటు చేయడం హర్షనీయమని, ప్రజలు కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు కాళ్లు ఒళ్ళు నొప్పులు ఉన్నప్పుడు అధికంగా మాత్రలను వాడరాదని, అలా వాడినప్పుడే కిడ్నీలు దెబ్బ తినే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా సిగరెట్టు త్రాగడం కూడా కిడ్నీ దెబ్బ తినే అవకాశం ఉంటుందని తెలిపారు. మానవ శరీరంలో కిడ్నీ అనేది ఒక ముఖ్యమైన భాగము అని తెలిపారు. మానవ శరీరంలో ఉత్పన్నమైన మలినాలను రక్తము ద్వారా మూత్రపిండములోకి చేరి వడగట్టపడుతుంది తదుపరి బయటికి వేరే రూపంలో పంపబడుతుందని తెలిపారు. తద్వారాన్ని రక్తం శుభ్రపడుతుందని తెలిపారు. కిడ్నీ పని విధానం సరిగా లేకపోతే వివిధ అనారోగ్యాలు వస్తాయి అని తెలిపారు. కిడ్నీలు దెబ్బతిన్నప్పుడు నీరసము, బలహీనము, శరీరం ఉబ్బడం లాంటివి కిడ్నీ వ్యాధి లక్షణాలు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాలసిస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రం బడ్జెట్ పరిశ్రమలకు వెచ్చించాలి

**-విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు**




**ధర్మవరం మేజర్ న్యూస్:** విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ కార్మికుల వేతనాలకు, పరిశ్రమ నడపడానికి మాత్రమే ఖర్చుపెట్టాలని సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం కేటాయించిన బడ్జెట్ కేవలం గతంలో కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులకోసం మాత్రమే కేటాయించాలన్నారు. కార్మికుల వేతనాల కోసం కానీ ముడి సరుకులు కొనుగోలు చేయడానికి కానీ కేటాయించరాదని, కేటాయించిన బడ్జెట్ను ఖర్చు చేయరాదని కేంద్రమంత్రి కండిషన్స్ పెట్టడం జరిగిందన్నారు. పరిశ్రమ నడవాలంటే పాత బకాయిలు చెల్లించడం ఒకటే కాదని, కార్మికుల వేతనాలు కూడా చెల్లించాలని, పరిశ్రమలో పనిచేస్తున్న ఇతర సిబ్బంది వేతనాలు చెల్లించే విధంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలన్నారు. ఇప్పటికైనా పరిశ్రమ అభివృద్ధి కోసం అవసరమైన బడ్జెట్ను కేటాయించి ప్రస్తుతం ప్రకటించిన బడ్జెట్ కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాల చెల్లింపుల కోసం ఉపయోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్లు అయూబ్ ఖాన్, ఎల్. ఆదినారాయణ, సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతి పాల్గొన్నారు.

# అక్రమార్కులతో కుమ్మక్కై..

**నిర్మాణాలకు లోపాయి కారిగా సహకరిస్తే సహించేది లేదు**
**-తాసిల్దార్ తో సిపిఐ నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** నకిలీ ప్లంబర్స్ కు యూనియన్ మాటున భూ దోపిడీకి పాల్పడిన వ్యక్తులను కాపాడుతూ వారి అక్రమ నిర్మాణాలకు లోపాయి కారీగా సహకరిస్తే సహించే ప్రసక్తి ఉండదని ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ముసుగు మధు పేర్కొన్నారు. పట్టణంలోని 650 - 2 సర్వే నంబర్లు ప్లంబర్ యూనియన్ పేరు చెప్పుకొని ముగ్గురు వ్యక్తులు కుటుంబ సభ్యుల పేరిట కోట్లాది రూపాయల విలువైన భూములను దోచేసిన సంగతి తెలిసిందే. దీనిపై సిపిఐ నాయకులు ఆర్డీవో కార్యాలయాన్ని దిబ్బంధం చేయగా సదరు భూమిలో జరిగిన అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవడంతో పాటు విచారించి అర్హులైన పేదలకు అందేలా చూస్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. తాసిల్దార్ హామీలు సైతం ఖాతరు చేస్తూ యూనియన్ నాయకులు నిర్మాణాలు కొనసాగిస్తుండడంపై సిపిఐ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తాసిల్దార్ని కలిసి జరుగుతున్న తీరు పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. అధికారులు చెప్పిన నిర్మాణాలు కొనసాగిస్తున్నారంటే మీ మధ్య లోపాయి కారి ఒప్పందం కుదిరినట్లు భావించాల్సి వస్తుందన్నారు. ఆక్రమించిన ప్లాట్లు ఇంటి నిర్మాణాలు ఆపకపోతే శుక్రవారం ఉదయం తహసిల్దార్ కార్యాలయాన్ని దిగ్బంధం చేయాల్సి వస్తుందని వారు తాసిల్దారును హెచ్చరించారు. ఇక్కడ జరుగుతున్న తథంగం చూస్తుంటే అక్రమార్కులకు అండదండ లభించడం వెనక భారీ ఎత్తున ముడుపులు మారాయని వారు ఆరోపించారు. అక్రమార్కులను గుర్తించి వారి పైన కేసులు పెట్టేవరకు వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని వారు పేర్కొన్నారు. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రమణ, రాజా, గోవిందరాజులు, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ బెస్ట్ లింకేజ్ సీసీ కెమెరాలు ఏర్పాటు - ఎస్సై



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రధాన ప్రదేశాలలో ప్రజలు రద్దీగా ఉన్న ప్రాంతాలలో 10 సోలార్ బెస్ట్ లింకేజ్ ఉన్న సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై రమేష్ బాబు తెలియజేశారు. సోమందేపల్లి మండలంలో పుట్టపర్తి జిల్లా ఎస్పీ మేడంగారు ఆదేశాల మేరకు, కొన్ని ముఖ్యమైన రద్దీ ప్రాంతాలలో 10 సోలార్ బేస్డ్ లింకేజ్ కెమెరాలను ఏర్పాటు చేయడం, లింకేజ్ కెమెరాలు కూడా సోమందేపల్లి మండల ప్రజల సహకారంతో ఏర్పాటు చేస్తున్నాము. అనే 10 కెమెరాలని 1. సోమందేపల్లి తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సీసీ హరిప్రసాద్ 5 కెమెరాలు, 2. కియా అనుబంధ సంస్థలు అయిన ఎస్విబి ఇన్ఫ్రా కంపెనీ 3 కెమెరాలు, 3. కెవిపిఎస్ కంపెనీ 2 కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు ఎటువంటి వైర్ కనెక్షన్ లేకుండా వైర్ లేస్, సోలార్ ఆధారంగా పనిచేస్థాయన్నారు. మండల ప్రజలకి ముఖ్యంగా తెలపడం ప్రతి ఒక్కరు ఊరిలో అందరూ కూడా ఒక గ్రూపుగా ఏర్పడి ఇలాంటి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలు చాలా వరకు తగ్గించవచ్చున్నారు. ఒక్కొక్కటి 10,000 రూపాయలు అవుతాయి. ప్రతి ఊరికి 3 లేదా 4 కెమెరాలు యువత ఒక గ్రూప్ అయ్యి వీటిని ఏర్పాటు చేసుకోవాలని బాగుంటుందని ఎస్ఐ వివరించారు.

# నేడు కదిరి పౌర్ణమి..

**నరసింహ స్వామికి దిబ్బాలు..**



**రామగిరి మేజర్ న్యూస్:** నేడు కదిరి పౌర్ణమి సందర్భంగా మండలంలోని గరిమకులపల్లి గ్రామంలో నరసింహస్వామి, అక్కమ్మ, వీర ఓబమ కు ప్రత్యేక పూజలు నిర్వహించి దిబ్బల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలియజేశారు. కర్ణాటక , ఆంధ్రప్రదేశ్ నుంచి తరలి వస్తారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఆలయ అర్చకులు తెలిపారు.

## మాల కులస్తులకు రక్షణ కల్పించండి

**- జిల్లా అధ్యక్షులు రత్నమాల ఓబులేసు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మాల కులస్తులకు రక్షణ కల్పించాలని ఏలుకుంట్ల గ్రామం మాల కులస్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం డివిఎంసి మెంబర్ రామన్న, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, అనంతపురం జిల్లా అధ్యక్షులు దళిత రత్తమాల ఓబులేసు మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా సర్వే నెంబర్ 94 విస్తీర్ణం 0.86 సెంట్లు వంక పోరంబోకు లో గల ఎస్సీ కులస్తులకు చెందిన స్మశాన వాటిక సర్వే చేయించి హద్దులు ఏర్పరిచి పక్కన ఉన్న అమరనారాయణ వారి తండ్రి లేటు గంగన్న కుమారుడు రామానాయుడు తండ్రి అమరనారాయణ నుంచి మాకు రక్షణ కల్పించాలని వారు తెలిపారు. 30 సంవత్సరాల తర్వాత నిజగుణం సమాధిని తొలగించి అమరనాయుడు 0.56 సెంట్లు స్థలాన్ని వ్యవసాయ భూమిగా మార్చుకొని ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. బుక్కపట్నం సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో రికార్డులలో వంక పోరంబోకుగా ఉన్నది అని, 2025 వరకు ఇంకా పోరంబోకు లోనే ఉన్నది అని తెలిపారు. మా స్థలములో భూమి లో ఖననం చేయరాదని అమరనారాయణ తదితరులు మమ్ములను అడ్డగించడం జరిగిందన్నారు. జూన్ నెలలో ప్రజా సమస్య పరిష్కార వేదిక జిల్లా కలెక్టర్ ను కలువగా, కలెక్టర్ తహసిల్దార్ ను, ఆర్డిఓ ను కలవమని చెప్పడం జరిగిందన్నారు. తదుపరి అమరనారాయణ వారి కుమారుడు రామానాయుడు హద్దులను రాళ్లను తొలగించడం జరిగిందన్నారు. మాకు న్యాయం చేసేందుకు అధికారులు వారిని పిలిచినా కూడా వారు రాలేదని, మాతో తెల్ల కాగితాలలో సంతకాలు చేయించుకుని పంపించడం జరిగిందని తెలిపారు. బోరంబోకులో గల స్థలాన్ని శాశ్వతంగా మాల కులస్తులకు స్మశాన వాటిక నిమిత్తం హద్దులు ఏర్పర్చి సర్వే చేయించి మాకు అప్పగించాలని కోరడం జరిగిందన్నారు.

## ఏపీ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

**- ప్రిన్సిపాల్ పద్మశ్రీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గుట్ట కింద పల్లిలో గల ఏపీ మోడల్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. వారు మాట్లాడుతూ మా కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీసీ, ఎంఈసి గ్రూపులు కలవని, ప్రతి గ్రూపుకు 40 సీట్లు మాత్రమే పరిమితంగా ఉంటాయని తెలిపారు. తల్లిదండ్రులు అందరూ కూడా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టి వారికి 150 రూపాయలు, ఓసి, బీసీ వారికి 200 రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈనెల 17వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కలదని తెలిపారు. ఉచిత విద్యతో పాటు కళాశాలలో బోధన మద్యమం ఆంగ్లంలో ఉంటుందని తెలిపారు. ఈ కళాశాలలో విద్యను అభ్యసించుటకు ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవు అని తెలిపారు. సంబంధిత జిల్లాలో ప్రభుత్వం లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణతలైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశములు పదవ తరగతి మార్కుల మెరిట్ ద్వారా రిజర్వేషన్ రూల్స్ ప్రకారం సీట్లు ఇవ్వబడుతుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరి నీ వివరాలకు సెల్ నెంబర్ 7981171568కు గాని 7799004659 కు గాని 6305974274 కు గాని సంప్రదించాలని తెలిపారు.

## చర్చిల మరమ్మతులు, పాస్టర్లకు వైద్యం కోసం ఆర్థిక సహాయం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 57వ సర్వసభ్య సమావేశము, ఐ ఎఫ్ జె ప్రార్థనోద్యమము గురువారం అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలోని యేసు కృపా మందిరంలో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనషే అధ్యక్షతన,పాస్టర్ వై పి. బాబు ప్రార్థించగా దైవ సేవకులు పాటలు పాడి దేవుని నామాన్ని ఘనపరిచారు. సభాధ్యక్షులు పాస్టర్ నవీన్ కుమార్ దైవజనులందరితో దేశ ,రాష్ట్ర జిల్లా ప్రజల కోసం ప్రార్థన చేశారు. ప్రత్యేక అతిథి రెవ. బెంజిమెన్ ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ మార్టిన్ ప్రసంగిస్తూ అబ్రహాము క్రియలను వివరించారు.దేవుడు చెప్పిన ప్రాంతమునకు దేవుడు చెప్పిన ప్రజల మధ్యకు వెళ్ళవలెను,ప్రతి సమయం ప్రతి స్థలము నందు ప్రార్ధనా బలిపీఠము కట్టవలెను, .అందరితో సమాధానము కలిగి ఉండవలెను,.శిష్యులను తయారు చేయవలెను, .దశమా భాగములను దేవుని రాజ్యములో విత్తవలెను, నశించిపోతున్న వారి కొరకు ప్రాధేయపడేవారిగా ఉండాల ని బోధించారు. అధ్యక్షులుగా పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు , అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. వీ మార్కు , సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనషే , ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా , పాస్టర్ లాబాన్ సుధాకర్, పాస్టర్ విజయ్ సింహ , పాస్టర్ చార్లెస్ నాయక్ పాల్గొన్నారు. గౌరవ సలహాదారులు బిషప్ వాసు అనిల్ కాంత్, బ్రదర్ ఆనంద రెడ్డి, పాస్టర్ వై పి. బాబు, పాస్టర్ గిద్యోన్, పాస్టర్ ప్రకాష్ ఎల్లనూరు పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ తరపున పాస్టర్ వై యాకోబు గుత్తి రూ.50,000, పాస్టర్ పి సువార్త రాజు రూ. 20,000,గుంతకల్, చర్చి మరమ్మతుల కొరకు , పాస్టర్ జి అమృత కుమార్ గుంతకల్ రూ.15,000, హెచ్ ఓబద్యా కళ్యాణదుర్గం రూ.15,000 వైద్య సహాయము నిమిత్తము ఆర్థిక సహాయము అందజేశారు. అసోసియేషన్ విచ్చేసిన అతిథులను మూమెంటో, శాలువాతో సత్కరించారు. అనంతరం సభ్యులందరూ ప్రేమ విందులో పాల్గొన్నారు.

## మరుగుదొడ్లకు మరమ్మత్తులు చేయాలి

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు ఉన్నా కూడా వాటికి మరమ్మతులు చేయని కారణంగా అవి నిరుపయోగంగా మారినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాయిరాం వాపోయారు. ప్రస్తుతం వేసవి కాలం కావడం ఎండలు మండుతుం డడంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని, విద్యా ర్థినిలకు మరుగుదొడ్లు కు మరమ్మతులు చేపట్టి అందుబాటులో తేవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే తరగతి గదిలో ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాల నీన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఈ విషయాన్ని తెలియ జేసిన పట్టించుకోలేదని, విద్యార్థుల సౌకర్యార్థం ఎంఈఓ స్పందించి మరుగుదొడ్లకు మరమ్మతులు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.



## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని కరావులపల్లి తాండలో విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందినట్లు సిఐ బోయ శేఖర్ తెలిపారు. సంపులోని నీటిని మోటార్ ద్వారా తోడటానికి మోటార్ ను ఏర్పాటు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి కే తిప్పి బాయి(49) అను మహిళ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఆత్మహత్యకు పాల్పడిన రైతు మురళి కుటుంబాన్ని ఆదుకోవాలి

**- ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రైతుకు నాసిరకం విత్తనాలను అంటగట్టి పంట దిగుబడి రాక అప్పుల పాలై దిక్కు తోచక ఆత్మహత్యకు పాల్పడిన సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం టీ. చెర్లోపల్లి గ్రామానికి చెందిన రైతు మురళి కుటుంబాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం అనంతపురం జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు తరిమెల నాగరాజు, ఆర్ చంద్రశేఖర్ రెడ్డిలు డిమాండ్ చేశారు. గురువారం వారు అనంతపురం సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రైతు మురళినీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రైతుకు జరిగిన నష్టాన్ని, శ్రావణి సీడ్స్ యాజమాన్యం చేసిన మోసాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రైతు మురళి కి నాసిరకం విత్తనాలను అంటగట్టి మోసం చేసిన శ్రావణి సీడ్స్ దుకాణం లైసెన్స్ ను రద్దు చేయాలని, రైతుకు దాదాపు రూ. ఏడు లక్షలు పెట్టుబడి నష్టపోయాడని, రైతుకు పరిహారం అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో శ్రావణి సీడ్స్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు పాల్గొన్నారు.

## రైతుకు నాసిరకం విత్తనాలను విక్రయించిన శ్రావణి సీడ్స్ లైసెన్స్ ను రద్దు చేయాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కల్తీ విత్తనాలను అమ్మిన శ్రావణి సీడ్స్ లైసెన్స్ ను రద్దు చేయాలని, ఆత్మహత్యకు ప్రయత్నించిన రైతు మురళికి రూ. 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఏపీ రైతు సంఘం నాయకులు అనంత జిల్లా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున, సత్యసాయి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బెల్లం మహదేవ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో బత్తలపల్లి మండలం డి.చర్లపల్లి గ్రామానికి చెందిన రైతు మురళి బుధవారం ఆత్మహత్య ప్రయత్నం చేసుకోగా ఏపీ రైతు సంఘం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బత్తలపల్లి మండలం డి.చెర్లోపల్లి గ్రామ రైతు మురళి తనకు ఉన్న మూడు ఎకరములు తో మరో ఎకరము గుత్తకు తీసుకొని నాలుగు ఎకరాలు శ్రావణి సీడ్స్ వారితో కలింగర విత్తనాలు కొనుగోలు చేసి పంట పంట వేయడం జరిగిందని పేర్కొన్నారు. పంటకు దాదాపుగా రు. 6 నుంచి రూ. 8 లక్షలు ఖర్చుతో పాటు కుటుంబం మొత్తం పనిచేశారని పైరు మాత్రం బాగా పెరిగిన పెరిగిన కాయ సక్రమంగా రాకపోవడంతో తీవ్ర పంట నష్టం జరిగిందన్నారు. దీంతో దిక్కు తోచక లక్షలాది రూపాయలు నష్టపోయాను అని తెలుసుకుని విత్తనాలు అమ్మిన శ్రావణి సీడ్స్ వారి దగ్గరకు పోయి మీరు ఇచ్చిన విత్తనములో నాశరకంగా ఉండటం వల్ల నేను లక్షల రూపాయలు నష్టపోయానని నాకు న్యాయం చేయాలని కోరగా సీడ్స్ షాపు వారు రైతును ఇష్టానుసారముగా మాట్లాడడం జరిగింది అన్నారు. జిల్లా కేంద్రంలోని రైతుల పై అన్యాయాలు జరుగుతుంటే అధికారులు నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారి పైన గాని కంపెనీల పైన ఏటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని పేర్కొన్నారు. వెంటనే శ్రావణి సీడ్స్ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కార్యదర్శి ముత్యాలప్ప కనగానపల్లి మండల అధ్యక్షులు అంకె ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆందోళన

### 15వ తేదీ విజయవాడ కేంద్రంగా నిరసన దీక్ష

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నాన్చుడు ధోరణి ప్రదర్శించడం తగదని, తక్షణమే పెండింగ్ సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని భారత విద్యార్థి సమాఖ్య మండల అధ్యక్షులు నందు డిమాండ్ చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలని కోరుతూ మార్చి 15వ తేదీ విజయవాడ కేంద్రంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. గురువారం నిరసన దీక్షకు సంబంధించి గోడపత్రికలను ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు నందు మాట్లాడుతూ గతంలో సమాఖ్య ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని చలో విజయవాడ తలపెట్టితే ప్రభుత్వం చర్చల సందర్భంగా నెల రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. దాదాపు మూడు నెలల సమయం దాటిపోయిందని, సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.5వేల కోట్లు ఫీజు రీయింబర్స్ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారని, జీవో నెంబర్ 77



రద్దు చేస్తామని ఇలా అనేక హామీలు ఇచ్చి ఇప్పటివరకు పరిష్కరించడంలో కనీస స్పందన లేకపోవడం విద్యార్థుల పట్ల అలసత్వం ప్రదర్శించడమేనని వాపోయారు. కళాశాలల యాజమాన్యాలు ఫీజులు కోసం విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నారని, అప్పులు చేసి ఫీజులు కట్టాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. అన్ని రకాల విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో మార్చి 15వ తేదీ విజయవాడ కేంద్రంగా నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవాడ నిరసన దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు నందు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల విద్యార్థి నాయకులు తరుణ్, ఎర్రి స్వామి, భాస్కర్, వంశీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ మాలలకు ఆమోదయోగ్యం కాదు

### వర్గీకరణ క్రిమిలేయర్ ను వ్యతిరేకిస్తూ మార్చి 23 తేదీన హలోమాల... చలో తిరుపతి

### రాయలసీమ మాలల సింహగర్జన జయప్రదం చేయండి

### మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మార్చి 23వ తేదీ తిరుపతి కేంద్రంగా వర్గీకరణ క్రీమీలేయర్ ను వ్యతిరేకిస్తూ రాయలసీమ మాలల సింహ గర్జన పేరుతో హలో మాల... చలో తిరుపతి కార్యక్రమాన్ని తలపెట్టినట్లు, మాలల సింహ గర్జన కార్యక్రమాన్ని రాయలసీమ మాలలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం హలో మాల, చలో తిరుపతి కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను జై భీమ్ యువజన సంఘం ప్రతినిధులతో కలిసి మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు పట్టణంలోని నాలుగవ వార్డు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మొలక బాల రామాంజనేయులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్ రాయలసీమ మాలలకు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని తెలిపారు. 2024 ఆగస్టు 1వ తేదీన సుప్రీంకోర్టు ధర్మాసనం జస్టిస్ చంద్ర చూడ్ 7మంది న్యాయమూర్తులతో ఇచ్చిన తీర్పు భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 341 విరుద్ధమని గుర్తు చేశారు. ఇది మోడీ ప్రభావిత తీర్పుగా అభివర్ణిస్తూ, ఈ తీర్పు రాజ్యాంగపరంగా ఇచ్చిన తీర్పు కాదని తెలిపారు. 2004లో సుప్రీంకోర్టు ధర్మాసనం ఐదు మంది న్యాయమూర్తులతో ఇవి చెన్నయ్య వర్సెస్ ఏపీ స్టేట్ కేసులో రాజ్యాంగ మూలాల్లోకి వెళ్లి ఎస్సి వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని, చేయాలంటే పార్లమెంటులో 341 అధికరణను సవరించాలని తేల్చినట్లు చెప్పారు. ఈ తీర్పు మేరకు పంజాబ్, హర్యానా, తమిళనాడులలో



వర్గీకరణ కొట్టి వేసినట్లు తెలిపారు. అయితే పంజాబ్ వర్సెస్ బల్వీందర్ సింగ్ కేసులో తీర్పును ఆరు మంది న్యాయమూర్తులు వారి తీర్పు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నట్లు, కానీ ఏడవ న్యాయమూర్తి బేల త్రివేది రాజ్యాంగపరంగా 6 మంది నిర్ణయాలు 341 ఆర్టికల్ విరుద్ధమని చెప్పినట్లు పేర్కొన్నారు. జస్టిస్ గవాయి కేసులో సంబంధంలేని, ఎవరు కోరని క్రిమిలేయర్ ను అమలు చేయాలని సూచించినట్లు చెప్పారు. ఓబీసీలకు వర్తిస్తున్న క్రీమీ లేయర్ నేడు ఎస్సీ ఎస్టీలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్స్ అంటరానితనాన్ని ఆధారంగా ఇచ్చారని, ఆర్థికపరంగా కాదని దీనివల్ల రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీలకు పూర్తిగా ఎత్తివేసే కుట్రలో భాగమేనని విమర్శించారు. ఇది బిజెపి పాలకుల మనువాద కుట్ర మాత్రమేనని, జస్టిస్ చంద్ర చూడ్ ఇచ్చిన తీర్పు వల్ల దేశం ఉత్తర, దక్షణ భారత దేశంగా విడిపోయే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. గతంలో చంద్రబాబు వేసిన జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్, కేంద్రం వేసిన జస్టిస్ ఉషా మెహర కమిషన్లకు చట్టబద్ధత లేదని జాతీయ ఎస్సీ కమిషన్ కొట్టి వేసినట్లు గుర్తు చేశారు. ఉషా మెహర కమిషన్ను పరిశీలిస్తే వర్గీకరణ చేయాలంటే పార్లమెంటులో ఆర్టికల్ 341 సవరించి ఇప్పుడున్న 1, 2కు తోడుగా 3 ని ప్రతిపాదించాలని రిపోర్టులో తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ రాయలసీమ మాలల సింహగర్జన పేరుతో మార్చి 23వ తేదీ తలపెట్టిన హలో మాల, చలో తిరుపతి కార్యక్రమాన్ని మాలను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు మరోసారి పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం అధ్యక్షులు లేపాక్షి, ఉపాధ్యక్షులు సోమశేఖర్, కోశాధికారి గంగోల రాజు, సభ్యులు బండారు మోహన్, సన్నీ, రాజకుమార్, హనుమేష్, మల్లికార్జున, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ అశ్వర్థ నారాయణస్వామి వార్షికోత్సవం



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పట్టణంలోని పోరాట కాలనీ 1వ రోడ్డు నందు గల శ్రీ లక్ష్మీ అశ్వర్థ నారాయణ స్వామి ఒకటో వార్షికోత్సవాన్ని శ్రీ అశ్వర్థ నారాయణ కట్ట పునరుద్ధరణ సేవా సమితి సభ్యులు ఆర్ శివయ్య, విశ్వనాథుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారి దర్శనం అనంతరం చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో ఆ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి 13న దాతల సహకారంతో శ్రీ లక్ష్మీ అశ్వర్థ నారాయణస్వామి, నాగదేవతల, వినాయక విగ్రహ ప్రతిష్ట గావించిన సందర్భంగా నేటికీ సంవత్సర కాలం పురస్కరించుకొని నేడు మొదటి వార్షికోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. కాలనీవాసులు సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం పూర్తి చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు.

## సర్కిల్ కార్యాలయాలకు నిధులు మంజూరు చేయాలని హోంమంత్రికి విన్నవించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని పోలీసు స్టేషన్లలో సౌకర్యాలు కోసం రాష్ట్ర హోంమంత్రి అనితకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతిపత్రం అందించారు. శింగనమల నియోజకవర్గ పరిధి లోని పోలీసు స్టేషన్లలో అదనంగా కొత్త వాహనాలు సమకూర్చాలని, శింగనమల, పుట్లూరు పోలీసు సర్కిల్ ఆఫీసులకు కొత్త భవనాలను నిర్మించాలని కోరారు. స్టేషన్లలో స్టేషనరీ సామాగ్రి కోసం మరమ్మతులు నిమిత్తం నిధులు మంజూరు చేయాలని కోరారు. కొత్తగా ప్రహరీ గోడలు ఏర్పాటు కు నిధులు మంజూరు చేస్తూ,అలాగే మహిళా పోలీసు అధికారిని, మహిళా పోలీసులను అదనంగా కేటాయిం చాలని విన్నవించారు. పలు పోలీస్ స్టేషన్లో బాత్రూములు ఏర్పాటు చేస్తూ అవసరమైన చోట మరమ్మత్తులు చేయడానికి నిధులు కేటాయించాలని కోరారు. సమస్యలపై హోంమంత్రి అనిత సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.



## ఘనంగా కవయిత్రి మొల్ల మాంబ జయంతి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ గుంతకల్లు కుమ్మరి సంఘం అధ్యక్షుడు 29, 30వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎన్ అంజి ఆహ్వానం మేరకు వారి ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల మాంబ జయంతి కార్యక్రమానికి తహసిల్దారు రమాదేవి, గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఆమె జీవితం ఒక మార్గదర్శకం, 16వ శతాబ్ద కాలంలోనే కుల మతాల అణచివేత ఉన్న సమయంలోనే ఆమె విద్యను అభ్యసించి, వాల్మీకి రచించిన సాంస్కృతిక రామాయణాన్ని అందరికీ అర్థమయ్యే స్వల్ప తెలుగు భాషలో రామాయణం రచించడం జరిగింది. కుమ్మరి సంఘం నాయకులు మొల్లమాంబ కమ్మరి పేరు మీదుగా ఒక కళ్యాణ మండపం మరియు రోడ్డు కూడలిలో విగ్రహం ఏర్పాటు చేయాలని కోరగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులను మాట్లాడి త్వరలో కచ్చితంగా ఏర్పాటు చేసే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, ఎమ్మార్వో రమాదేవి, 18వార్డ్ ఇంచార్జ్ తలారి మస్తానప్ప, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, శివన్న, మాతృ నాయక్ మరియు పట్టణ, మండల కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్) మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక కెనరా బ్యాంక్ ఎదురుగా గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు హాజరైన ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు నరసింహులు బొమ్మయ్య, రాయల నరసింహులు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా బోధించడమే కాకుండా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర పోషిస్తున్న ఏపీటీఎఫ్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అనేక పనుల నిమిత్తం వివిధ గ్రామాల అనేకమంది ప్రజలు వస్తుంటారని, ముఖ్యంగా నిత్యం ప్రజలతో రద్దీగా కిటకిటలాడే బ్యాంక్ సర్కిల్లో చలివేంద్రం కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగమమన్నారు. దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రారంభోత్సవంలో పాల్గొన్న తహసిల్దార్ శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి తిప్పేస్వామి, హెడ్ కానిస్టేబుల్ ఆక్కులన్న హాజరై ఏపీటీఎఫ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్య, రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణ, జిల్లా కార్యదర్శి చేన్నకేశవులు జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు ఈరప్ప, సంగప్ప, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ రామప్ప మండల శాఖ అధ్యక్షులు యస్ మంజునాథ ప్రధానకార్యదర్శి డీ రామకృష్ణ మహిళా ఉపాధ్యాయులు సునీత, వరలక్ష్మి, లావణ్య, సావిత్రి నాగవేణి, అలివేలమ్మ, దీప్తి ఏపీటీఎఫ్ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామంలో చోరీ పై విచారణ

**తాడిపత్రి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామంలో జరిగిన చోరీ పై విచారణ చేపట్టినట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. పోలీసుల వివరాలు మేరకు గ్రామంలోని జగనన్న కాలనీలో చాంద్ భాషా అనే వ్యక్తి ఇంటికి తాళం వేసి జీవనోపాధి కోసం పనికి వెళ్లడం జరిగింది. ఈ సమయంలో వారి ఇంటికి వేసిన తాళంని గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి ఇంటిలోని బీరువాలో ఉన్న రెండు తులాల బంగారు ఆభరణాలు దోచుకెళ్ళినట్లు బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు.

# రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : భూమి కలిగిన ప్రతి రైతు ఆ గ్రామానికి సంబంధించిన రైతు సేవ కేంద్రంలో విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం తమ వివరాలు తప్పని సరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఇలియాజ్ మహ్మద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య అర్హులైన భూమి కలిగిన రైతులను గుర్తించడంలో తోడ్ప డి, వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ మరియు రాయితీ పథకాలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలు ముఖ్యం గా పీ.ఎం.కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట రుణాలు, పెట్టుబడి సాయం మొదలగు పథకాల లబ్ధి పొందడానికి అధికారిక గుర్తింపుగా పని చేస్తుంది. రైతులు ఆధార్ కార్డు, ఆధార్ అనుసంధానిత మొబైల్ ఫోన్, పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకొని గ్రామంలోని రైతు సేవా సిబ్బందికి అందించాలి. రైతులందరూ ఈ విషయం గమనించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మండల ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై గురుప్రసాద్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఎదుటివారి మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించకుండా హోలీ పండుగ జరుపుకోవాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం లేదా లేనిపోని సమస్యలు కు తావు లేకుండా చూసుకోవాలని ప్రజలందరూ మతసామరస్యం పాటిస్తూ, సంతోషకర వాతావరణం లో హోలీ పండుగ జరుపుకోవాలిని ఎస్ఐ సూచించారు. మండలంలోని ముఖ్యమైన కాలనీలు రహదారులలో పెద్దపెద్ద శబ్దాలు వచ్చే విధంగా వాహనాల ఇబ్బంది కలిగించరాదన్నారు. పండగ వేల ఎవరైనా గొడవలు పడిన అసత్య ప్రచారం చేసిన ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మహిళలను వేధింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు పంపిణీ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం హార్ట్ టు హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో ఎగ్జామ్స్ కిట్లను పంపిణీ చేశారు. మండలంలోని ఓడిసి కొండకమర్ల మిట్టపల్లి గౌనిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 286 మంది విద్యార్థిని విద్యార్థులకు దాత వెంకట సాయి ఐటిఐ విద్యాసంస్థ అధినేత సుధాకర్ సహకారంతో ఈ కిట్లను పంపిణీ చేసినట్లు సంస్థ అధ్యక్షుడు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ ఆంజనేయులు, ట్రస్టు ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయక్, ఇన్చార్జ్ ప్రధానోపా ధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రమోహన్, గోపీనాథ్, మహేశ్వర్ రెడ్డి, సుకన్య, ఆర్. సుకన్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిడిగల్లులో జూదరులు అరెస్టు



తాడిమర్రి మేజర్ న్యూస్ : తాడిమర్రి మండలం నిడిగల్లు గ్రామం సమీపంలో పేకాటాడుతున్న ఐదు మందిని నరేష్ చేసినట్టు ఎస్ కృష్ణవేణి తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు రాబడిన సమాచారం తో పోలీసు లు మారువేషంలో మెరుపు దాడి చేసి ఐదు మందిని అరెస్ట్ చేసి వారి నుంచి మూడు ద్విచక్ర వాహనాలను.5180 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు చేశామన్నారు.

# అసెంబ్లీకి వెళ్లినా అవే అపద్దాలా దగ్గుపాటి

**– డంప్ యార్డ్ బిల్లును చెల్లించమన్నది నీవు కాదా– విచారణ తర్వాతనే బిల్లు చెల్లిస్తామన్నది మేము కదా**

**– 40 ఏళ్ల మచ్చలేని రాజకీయ చరిత్ర కల్గిన కుటుంబం అనంతది – 9 నెలలలోనే అవినీతి మచ్చ తెచ్చుకున్న చరిత్ర నీది**

**– నోరు అదుపులో పెట్టుకొ ని మాట్లాడు – ఎమ్మెల్యే దగ్గుపాటిపై మేయర్ వసీం ఆగ్రహం**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనంతపురంలొనే అపద్దాలు మాట్లాడుతున్నారను కున్నాం కానీ అసెంబ్లీలో కూడా ఆపద్దాలు మాట్లాడే స్థాయిలో దిగజా రారని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. తన క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసెంబ్లీలో డంప్ యార్డ్ లో అవినీతి జరిగిందని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మేయర్ వసీం ను అడ్డుపెట్టుకుని అవినీతికి పాల్పడ్డారని చేసిన వ్యాఖ్యలను మేయర్ మహమ్మద్ వసీం ఖండించారు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనంతపురంలోనే ఆపద్దాలు మాట్లాడుతున్నారనుకున్నాం అసెంబ్లీకి వెళ్లినా అవే అపద్దాలు ఆడుతున్నారని విమర్శించారు.వాస్తవానికి గత 40 ఏళ్లుగా గుత్తి రోడ్ లో 12.5 ఎకరాలలో డంప్ యార్డ్ కొనసాగిస్తుండటంతో గుట్టలుగా పేరుకుపోయిన చెత్తను తొలగించడానికి అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రత్యేక చొరవతో దాదాపు 23 కోట్లు నిధులు మంజూరు చేయించగా హైదరాబాద్ కు చెందిన కాంట్రాక్ట్ సంస్థ 13%లెస్ కు పనులు దగ్గించుకుందన్నారు.అధికారులతోపాటు థర్డ్ పార్టీ పరిశీలన తర్వాత వైసీపీ హయాంలో రూ.5.36కోట్లు బిల్లులు చెల్లించగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4.22 కోట్లు బిల్లులు చెల్లించారని పేర్కొన్నారు. అంతేకాకుండా వైసీపీ హయాంలోనే చేసిన పనులకు పూర్తి స్థాయిలో విచారణ తర్వాతనే బిల్లు చెల్లించాలని ఆదేశించామని ఇప్పటికి అదే నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని మీ కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉందని చేతనైతే విచారణ జరిపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటికి ఆయన సవాల్ విసిరారు. నిజంగా అవినీతి జరిగి ఉంటే మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిల్లులు ఎలా చెల్లించారో దానికి సమాధానం చెప్పాలి.కానీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఒకసారి అవినీతి జరిగిందటారని, మరోసారి కాంట్రాక్టర్ కు బిల్లు చెల్లించండి అంటారని,అవినీతి జరిగి ఉంటే బిల్లు చెల్లించమని ఎలా సూచిస్తావని ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రశ్నించారు. అంతేకాకుండా 60 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చలేని



కుటుంబమని 40ఏళ్ళ రాజకీయ జీవితంలో ఏ విధమైన అవినీతి ఆరోపణలు లేని అనంత వెంకటరామిరెడ్డి పై నిరాధార ఆరోపణలు చేయడం తగదన్నారు. డంపింగ్ యార్డులో అవినీతి జరిగి ఉంటే విచారణ చేసిన అనంతరమే బిల్లులు చెల్లించాలని నేను పదేపదే చెబుతున్నానని ఇప్పటికే కలెక్టర్ కూడా తాను లేక రాయడంతో పాటు విచారణ చేయాలని కూడా చెప్పాను అని గుర్తు చేశారు.9 నెలల కాలంలోనే అడుగడుగునా అవినీతి మచ్చ తెచ్చుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.అంతేకాకుండా పదే పదే తనను ఎమ్మెల్యే డమ్మీ మేయర్ అంటున్నారని నేను డమ్మీని కాదని నా హయాంలో కోట్ల అభిరుద్ధి పనులు చేపట్టానని 9 నెలలలో ఒక్క రూపాయి నిధులు తీసుకురాకపోగా టెండర్లు పిలిచిన పనులు కూడా రద్దు చేయించిన నీవు డమ్మీ ఎమ్మెల్యేవి అని ఘాటుగా విమర్శించారు. తమ కుటుంభానికి కూడా రాజకీయ నేపద్యం ఉందని,ఇక్కడే పుట్టా,ఇక్కడే పెరిగానని నీలా ఎక్కడి నుండో స్పైడర్మెన్ లాగా వచ్చి అపద్దపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి రాలేదని మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. సమావేశంలో వైసీపీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు,మహిళా విభాగం నగర అధ్యకురాలు సాకే చంద్రలేఖ,కార్పొరేటర్లు రహంతుల్లా,కమల్ బూషన్,లావణ్య,జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఈడిగ రామన్న మృతికి నివాళులర్పించిన రైతు కూలి సంఘం జిల్లా కోశాధికారి రాయుడు



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం ముదులా పురం గ్రామానికి చెం దిన కామ్రేడ్ రామన్న ఉదయం 5 గంటల సమయంలో అనా రోగ్య కారణాలవల్ల మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి రాయుడు మండల నాయకులు రామన్న పార్థివ దేహం దగ్గరకు వెళ్లి ఆయనకు పూలమాలలు వేసి అఖిల భారత రైతుకుడి సంఘం ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య కూలర్ మండల కార్యదర్శి రాజేష్, అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు సంజప్ప అఖిలభారత రైతుకుల సంఘం మండల సహాయ కార్యదర్శి కలగళ్ల శ్రీనివాసులు అలాగే కామ్రేడ్ లక్ష్మి అమ్మ కాలనీ దాసరి సుభాష్ వేణుగోపాల్ కుమ్మర ఎర్రి స్వామి తో పాటు కామ్రేడ్ లక్ష్మీదేవి అమ్మ కాలనీ వాసులు పాల్గొన్నారు

# చెత్త తొలగింపు



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని కుమ్మరమండ్లపల్లి పంచాయతీ పరిధిలో గల సున్నపు గుట్ట తండా బైపాస్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను గురువారం ఎంపీడీవో పోలప్ప తొలగింప చేశారు. పట్టణంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతుందన్న పారిశు ధ్య చర్యల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్నా కంపచెట్లు చెత్త దిబ్బలు తొలగించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశించడంతో వెంటనే చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్ నాయుడు తండా వాసులు రామాంజనేయ, మునింద్ర నాయక్, నాగేంద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి : ఎంపీడీవో

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణ సమీపంలోని గట్ల వద్ద ఆర్ అండ్ ఆర్ కాలనీలో సిబ్బంది చేపడుతున్న వర్క్ ఫ్రం హెూం సర్వేను పూర్తి చేయాలని ఎంపీడీవో సిబ్బందికి సూచించారు. అలాగే అక్కడ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదో అక్కడి వాసులు స్పందిస్తూ ఇది దీపాలు ఏర్పాటు చేయాలని, కొన్నిచోట్ల రోడ్డు సరిగా లేదని, పాఠశాల భవనం ఏర్పాటు చేయాలని ఎంపీడివోను కోరారు. సమస్యలపై దృష్టి సారించి పరిష్కరిస్తారని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది



పాల్గొన్నారు.

## రజకులను గ్రామ బహిష్కరణ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం చిడిపి గ్రామంలో రజకుల గ్రామ బహిష్కరణకు గురిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రజక సంఘాల పోరాట సమితి కన్వీనర్, న్యాయవాది హనుమన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం చిడిపి గ్రామంలో సుమారు 15 రజక కుటుంబాలను గత 5 నెలల నుండి గౌడ సామాజిక వర్గానికి చెందిన 200 కుటుంబాలు రజకులను గ్రామ బహిష్కరణ చేసి చంటి పిల్లలకు సైతం పాల ప్యాకెట్లు కూడా అమ్మకుండా రజకులతో ఎవరైనా మాట్లాడితే రూ. 500 రూపాయలు జరిమానా, రజకులతో మాట్లాడిన వారి విషయం ఎవరైనా తెలియపరిస్తే వారికి రూ. 200ల పారితోషికం కూడా ప్రకటించారన్నారు. రజకులకు సంబంధించిన చెరువు స్థలం 1.24 ఎకరంలు గత 50 సంవత్సరాలుగా పంచాయతీ కౌలుతో అనుభవిస్తున్న రజకుల స్థలాన్ని గౌడ కులస్తులు ఆక్రమించి గుడిసెలు వేశారనీ, ఈ విషయమే హైకోర్టులో రజకులు ఆర్డర్ తీసుకుని రావడం జరిగిందన్నారు బలమైన గౌడలకు వ్యతిరేకంగా ప్రభుత్వ యంత్రాంగం వారికి వత్తాసు పలుకుతూ కోర్టు ఆదేశాలు అమలు చేయనందున వారు పలుమార్లు ఫిర్యాదులు ఇచ్చి ఒత్తిడి తెచ్చారు దీనిని దృష్టిలో పెట్టుకుని గౌడలు రాజ్యాంగ విరుద్ధంగా గ్రామ బహిష్కరణ చేసి 15 కుటుంబాల రజకులను లొంగ తీసుకోవాలని ప్రయత్నిస్తూ వినకుంటే బలమైన రజక పెద్దలను హత్య చేయాలని ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. ఈ విషయంలో హైకోర్టులో ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని ఆయన తెలిపారు.

## హంద్రీనీవా పనులు పరిశీలన : ఎంపీపీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :వర్షాభావ పరిస్థితి కారణంగా తక్కువ వర్షాల వలన మండలంలో చెరువులలో సమృద్ధిగా నీరు లభించకపోవడంతో ఆయకట్టు భూములు బీడులుగా మారుతున్నందున, మండల రైతాంగ అవసరాలు తీర్చడానికి హంద్రీనీవా కాలువ ద్వారా సాగు నీరు అందించడానికి ప్రభుత్వం పనులు చేపట్టిందని, అందులో భాగంగా మలక వేముల క్రాస్ లోని హంద్రీనీవా కాలువ ద్వారా మండలం లో చెరువులకు, యోగి వేమన రిజర్వాయర్కు నిరంధించడానికి చర్యలు చేపట్టిందని ఆ పనులను రాష్ట్ర వైద్య విద్యాశాఖ మం త్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించ నున్నారని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపారు. గురువారం మలక వేముల క్రాస్ వద్ద చేపట్టిన హంద్రీనీవా పనులు ప్రగతిని, కాలువ నవీకరణ పనులను మంత్రి ఆదేశాల మేరకు మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు తో కలిసి పరిశీలిం చినట్లు ఆయన తెలిపారు. పనుల ప్రగతిని, వివరాలను అధికారుల నుండి సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట్రావు, బిజెపి మండల కన్వీనర్ అంజన్ రెడ్డి, ఎంపీటీసీ మంజునాథ్, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు

శింగనమల,మేజర్ న్యూస్ : నేషనల్ అనిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం క్రింద, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పశువులన్నిటికీ ఉచితంగా గాలికుంటు టీకాలు వేయడం జరిగింది. ఈనెల 1వ నుండి 31వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా శింగనమల మండలం పెరవలి గ్రామంలో జరుగుతున్న గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ పద్మనాభం పర్యవేక్షించారు.నాలుగు నెలలు పైబడిన పశు వులన్నిటికీ గాలికుంటు టీకాలు ఉచితంగా వేస్తున్నట్లు తెలియజేశారు. బ్రూ సెల్లోసిస్ కంట్రోల్ ప్రోగ్రాం కింద, 4 నుండి 8 నెలల మధ్య వయసున్న ఆడ దూడలన్నిటికీ బ్రూసెల్లా వ్యాధి నివారక టీకాలు వేసినట్లు తెలియజేశారు.పశు సంవర్ధక శాఖ వారు అందిస్తున్న ఈ సేవలను ప్రతి పాడి రైతు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలకం చెరువు పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి,అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్స్ పావని, మోహన్ బాబు, కుమార్, కృష్ణ సాయి, గోపాల మిత్రలు రామాంజనేయులు, కుల్లాయప్ప, నాగరాజు పాల్గొన్నారు.



## శాంతి, భద్రతలకు విఘాతం కలిగించకుండా పండుగలు జరుపుకోండి

### - హిందూ, ముస్లిం మత పెద్దల శాంతి కమిటీ సమావేశంలో అర్బన్ సీఐ

రాయదుర్గం, మేజర్ న్యూస్: ముస్లింల పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం (14వ తేదీ) నే హిందువుల హెూళీ పండుగ కూడా ఉన్నందున శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఇరు మతాల వారు పండుగలను జరుపుకోవాలని అర్బన్ సీఐ జె.జయానాయక్ సూచించారు. ఈమేరకు ఆయన గురువారం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ లో ముస్లిం ముతవల్లి, మత పెద్దలతో పాటు హిందూ మత పెద్దలతో విడివిడిగా శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతల నిబంధనలను పాటిస్తూ, ఇరువర్గాల మతభావాలను గౌరవించాలని, సోదరభావంతో శాంతియుతంగా ఆనందోత్సహాలతో పండుగలను జరుపుకోవాలని ఆయన కోరారు. జుమా నమాజ్ అనంతరం ఎవరూ అవసరం లేకుండా బయట తిరగవద్దని, హెూలీ వేడుకలు, మరియు రంజాన్ ప్రార్థనలు పరస్పర గౌరవంతో నిర్వహించుకోవాలని, రాత్రి వేళ పిల్లలు రోడ్లపై తిరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తొలగించి, అతి వేగంగా వాహనాలు నడిపి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని ఆయన తెలిపారు. మతసామరస్యం పాటిస్తూ సంతోషకరమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు. ఎదుటి వారి మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించొద్దని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి



మత విద్వేషాలు రేపొద్దని తెలియజేశారు. కీలక ప్రదేశాలు, కాలనీలు, రహదారులపై సీసీ కెమెరాలు ఉండడంతో పాటు డ్రోన్లు వినియోగిస్తున్నామని తెలిపారు. పండుగల వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్యప్రచారంతో అభద్రతాభావం కల్పించే ప్రయత్నం చేసినా, ఇతరుల పట్ల ముఖ్యంగా మహిళలను వేధింపులకు గురిచేసినా చర్యలు తప్పవన్నారు. కావున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ శాంతి, సౌహార్దంతో పండుగలు జరుపుకుని పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. అలా కాకుండా ఇష్టారీతిన వ్యవహరించడం, పోలీస్ వారి మాటలను పెడచెవిన పెట్టడం చేస్తే చట్టరీత్యా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## జిల్లా ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు

### - మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి - ఎస్పీ పి.జగదీష్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ పి.జగదీష్ హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలని సూచించారు. ఎవరి మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించకుండా...ఇబ్బంది కలిగించకుండా పండుగ జరుపుకోవాలన్నారు. జిల్లాలోని ముఖ్యమైన పట్టణాలు, ప్రదేశాలు, కాలనీలు, రహదారులపై సిసికెమేరాలు ఉండటంతో పాటు డ్రోన్లు కూడా వినియోగిస్తున్నామని తెలియజేశారు. కించపరిచేలా లేదా రెచ్చగోట్టే వ్యాఖ్యలు చేయడం లేదా ఏవేని సమస్యలకు కారణమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు ఇలాంటి పర్వదినాల సందర్భంగా ముఖ్యంగా యువత ఆదర్శంగా ఉండాలన్నారు. ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ద్విచక్ర వాహనాలపై వేగంగా మరియు సైలెన్సర్లు తోలగించి పెద్ద శబ్దాలు చేసుకుంటూ వెళ్ళరాదన్నారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలన్నారు. సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి విజ్ఞప్తి చేశారు.

## ఫారం పాండ్లు వద్దంటూ సంఘం నాయకులతో చెప్పుకున్న ఉపాధి కూలీలు..

### - పనులు చేసినా పస్తులే అంటూ ఆవేదన చెందిన ఉపాధి కూలీలు
### - అధికారుల దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు.



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశంలో గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్ పర్యటించి ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. కూలీల సమస్యలు చేస్తున్న పని చూస్తే వారి కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ప్రధానంగా ఉన్నతాధికారులు ఫారం పండ్లు తప్ప వేరే పనిలేదని హుకుం జారీ చేయడం. గ్రామాల్లో ఇతరత్రా వ్యవసాయ పనులు లేక కష్టమైన చేయడం తప్పలేదని కూలీలు బాధ పడ్డారు. కుటుంబ పోషణ , డ్వాక్రా , ప్రైవేట్ అప్పులు చెల్లింపులు కోసం ఉపాధి పనికి వస్తే 10 వారాలు అయిన బిల్లులు ఇవ్వలేదని ఆవేదనతో చెప్పారు. కొండ ప్రాంతం కావడం , రాళ్లు , గుండ్లు ఉండడంతో పది మీటర్ల దూరం నుండి హంద్రీనీవా కాలువ నుండి నీళ్లు తెచ్చుకొని గుంతలు తడిపి పని చేస్తున్నామని తెలిపారు. పని ప్రదేశంలో కూలీలకు ప్రమాదాలు జరిగిన వైద్య ఖర్చులు , ప్రమాద నగదు చెల్లింపుల ఊసే లేదని , ఇప్పటికే హరిత అనే ఉపాధి కూలీ 3 వారాల క్రితం గడ్డ పార తగిలి ఇబ్బందులు పడుతోందని నాయకులు దృష్టికి తెచ్చారు తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కూలీల సమస్యలన్నీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తూ భవిష్యత్తులో ఉపాధి కూలీలు సమస్యల పరిష్కారం కోసం సంఘం ఆధ్వర్యంలో ఐక్యంగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే బకాయి బిల్లులు , పనిముట్లు విషయమై విజయవాడ రాష్ట్ర కమిషనర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు ధర్నా చేయడంతో ప్రభుత్వం స్పందించి రాబోవు మూడు , నాలుగు రోజుల్లో బిల్లుల చెల్లింపులకు చర్యలు తీసుకొంటోందని కూలీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



శింగనమల మేజర్ న్యూస్ :శింగనమల మండలం పెద్దమట్లగొంది గ్రామ పెద్దల సమక్షంలో శ్రీ ఆంజనేయ స్వామి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ క్రికెట్ టోర్నమెంట్ శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా 25 క్రికెట్ టీమ్ లు పాల్గొననున్నాయి.వెయ్యి రూపాయలు ఎంట్రీ ఫీజు తో క్రికెట్ టోర్నమెంట్ ఫీజులు చెల్లించాలని తెలిపారు.

మొదటి రోజు తొలి టోర్నమెంట్ కి బుక్కరాయసముద్రం మండలం అమ్మవారిపేట గ్రామానికి చెందిన క్రికెట్ టీం సభ్యులు,శింగనమల టీం సభ్యులతో ప్రారంభించడం జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శింగనమల క్రికెట్ టీం 10 ఓవర్లకు ఆరు వికెట్లు కోల్పోయి 64 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ దిగిన అమ్మవారిపేట క్రికెట్ టీం ఏడోవర్ల నాలుగు బాల్స్ కు రెండు వికెట్లు నష్టపోయి 68 పరుగులు తో ఘనవిజయం సాధించారు. దీంతో తొలి మ్యాచ్ ప్రారంభమైంది. టోర్నమెంట్ కు మొదటి బహుమతి 15వేలు, రెండో బహుమతి 10 వేలు అందించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో యువకులు ఎవరైనా కూడా పాల్గొనవచ్చని శ్రీ ఆంజనేయస్వామి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహాకులు పెద్దమట్లగొంది గ్రామస్తులు తెలిపారు.

## సాయి ట్రస్ట్ ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అశోక్ నగర్ లోని సరస్వతి విద్యామందిర్ విద్యార్థుల కొరకు ఎండా తీవ్రతను మరియు వేసవి ని దృష్టిలోని ఉంచుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక చలివేంద్రన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ పిల్లల దాహార్తిని తీర్చడం కోసం పాటశాలలో ప్రతి తరగతి నందు చల్లని నీటి కొరకు లిమట్టి కుండ, స్టాండ్, గ్లాస్ ఏర్పాటు చేసామని వీటి ఏర్పాటు కొరకు అవసరమైన రూ.3000/- లను మా మాతృమూర్తి వై.రుక్మిణి అందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో పాటశాల ప్రిన్సిపాల్ వసుందరమ్మ, అకౌంటెంట్ వెంకటేస్వరమ్మ, అధ్యాపకులు, సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర,నారాయణ నాయక్, చైతన్య,తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు ప్రతివారం అన్నదానం

### - లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు రమా మణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ గురువారం దాదాపు 70 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథావిధిగా నిర్వహించడం జరిగింది. కరణం రమా నందన్ తల్లి పేరు మీద గర్భిణి లకు భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్, మిత్ర మండలి ఇతరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మహిళ మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం గుర్తుతలియని మహిళ మృతి చెందింది. ఈనెల 10వ తేదీన ఆమెను చికిత్స నిమిత్తం అత్యవసర వైద్య విభాగంలో చేర్చారు. పరిస్థితి పూర్తిగా విషమించడంతో ఏ ఏం సికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించారు. ఆమె అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని మార్చురీ గదిలో భద్రపరిచారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలుగు భాష కోసం కవయిత్రి మొల్లమాంబ విశేష కృషి

### - జయంతోత్సవంలో జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్.వి



అనంతపురము మేజర్ న్యూస్: జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో గురువారం తెలుగు తొలి కవయిత్రి అతుకూరి మొల్లమాంబ జయంతి మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, కుమ్మరి శాలివాహన వర్గాల నాయకులు, పెద్ద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ తో కలిసి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి అతుకూరి మొల్లమాంబ చిత్రపటానికి పూలువేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్.వి మాట్లాడుతూ అతుకూరి మొల్లమాంబ రాయలసీమలో పుట్టడం తెలుగు భాష కోసం కృషి చేయడం మనందరికీ గర్వకారణం అని, జిల్లా అధికారులకు తెలుగులో లేఖలను పంపాలని, మాట్లాడాలని, పేద ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలుగును ఉపయోగించాలని తరచుగా చెప్పడం జరుగుతున్నదన్నారు. ఈ రాష్ట్రానికి ఐఏఎస్ అధికారిగా పనిచేస్తూ దాదాపు ఐదు సంవత్సరాలు పూర్తయిందని, నేను అర్థం చేసుకున్నది తెలుగు మాట్లాడగలగాలి, తెలుగులో మాట్లాడేది అర్థం చేసుకునే విధంగా నేను తెలుగు భాషను నేర్చుకోవడం జరిగిందని, ఈ మూడు పనులు నేను చేయగలిగానని తెలిపారు. జిల్లా యంత్రాంగానికి తెలుగులోనే మాట్లాడడం తెలుగులోనే సమావేశాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేశారు. జిల్లాలో నేను పర్యటించేటప్పుడు నా వద్దకు చాలా అర్జీలు వస్తాయని, వాటిలో తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ఉన్న అర్జీలలో మొదటిగా నేను తెలుగులో రాసిన అర్జీలను ప్రాధాన్యత ఇస్తూ తెలుగులో వచ్చిన అర్జీలను మొదటగా ఎండార్స్మెంట్ చేయడం జరుగుతుందని తెలిపారు. అతుకూరి మొల్లమాంబ జయంతిని జరుపుకోవడం, ఇతిహాసాల గురించి తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన సంఘ నాయకులు, కుల పెద్దలు కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, బీసీ లోన్స్ ద్వారా బడ్జెట్ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన వాటిని పనులు ప్రారంభించిన తరువాత ఇంకనూ కావలసిన బడ్జెట్ ను ప్రభుత్వానికి నివేదికలు పంపి వచ్చే విధంగా చూస్తామని తెలిపారు. పీఎం విశ్వకర్మలో గురు శిష్య పద్ధతిలో కులవృత్తులను పెంపొందించుటకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నైపుణ్య శిక్షణ పొందిన తర్వాత పరికరాలను ఇవ్వడం జరుగుతుందని, దాని తర్వాత ఇవ్వడం బ్యాంకు లోన్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా కుల పెద్దలు, సంఘ నాయకులు అందరికీ తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లకు టార్గెట్లు ఇవ్వడం జరిగిందని, వాటి పూర్తి చేయుటకు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లాలో అతుకూరి మొల్లమాంబ విగ్రహం ఏర్పాటు చేయుటకు మున్సిపాలిటీ లేదా పంచాయతీ పరిధిలో ఉన్న జనరల్ బాడీ నిర్ణయం ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చని, అలాంటి సందర్భాల్లో ఏదైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావచ్చని, దాని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.శ్రీ శ్రీ అతుకూరి మొల్లమాంబ వాల్మీకి మహర్షి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులో కేవలం ఐదు రోజులలో రాసి ప్రతి ఒక్కరికి రామాయణాన్ని తెలుగులో అర్థమయ్యే విధంగా రచించారన్నారు. అటువంటి వారిని భవిష్యత్తు తరాల పిల్లలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా కుమ్మర శాలివాహన వర్గాల ప్రజలు వారి కులవృత్తులలో చాలా ఇబ్బందులు వారికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా ప్రయత్నం చేసి వారికి ఎక్కువ రుణాలు ఇప్పించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను చేసిన విద్యార్థినీలకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిఆర్ఓ ఏ. మలోల, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, కుమ్మర శాలివాహన స్టేట్ ప్రెసిడెంట్ ఓబుళపతి, జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, మరియు సంఘ నాయకులు ఓబులేసు, పోతులయ్య వెంకటరమణ, వి. రమణ, భానుకోట రామాంజ నేయులు, గోపాల్, తదితర వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం

### - సభకు పెద్ద ఎత్తున తరలిన నియోజకవర్గ జనసేన నాయకులు



మడకశిర,,మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అదేవిధంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హిందూపురం పార్లమెంటు సమన్వయకర్త చిలక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పిఠాపురం లో జరిగే జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ సభకు గురువారం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. స్థానిక పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద గురువారం జనసేన నాయకులు హలో మడకశిర చలో పిఠాపురం, అదేవిధంగా పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలని వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం నాయకులు పార్టీ ఆవిర్భావ సభ గురించి మాట్లాడి, సభను విజయవంత చేయాలని నాయకులు ఆకాంక్షిస్తూ పిఠాపురానికి బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త రంగస్వామి, పట్టణ అధ్యక్షుడు యశ్వంత్, ఉపాధ్యక్షుడు పవన్ కళ్యాణ్, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు చిరు, నాగరాజు,రోళ్ళ మండల ఉపాధ్యక్షులు గోపి, గుదిబండ మండల అధ్యక్షులు మంజునాథ్, గుడిబండ నాగేష్ మడకశిర మండల ఉపాధ్యక్షులు కళ్యాణ్, సురేంద్ర, మారుతి సురేష్, అదేవిధంగా నియోజకవర్గ జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంతోషాల హరివిల్లుగా హోలీ పండుగ జరుపుకోవాలి

### అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్ష



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : హోలీ పండుగ సందర్భంగా ప్రతి ఇల్లు ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా మారాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఆయన హోలీ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హోలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. హోలీ పండుగ భారతీయ సామాజిక సాంస్కృతిక జీవన ప్రత్యేకతను చాటుతుందని వ్యాఖ్యానించారు. నిత్య జీవనంలోని కష్టాలను కాసేపు మరిచి, వయోభేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఈ పండుగ జరుపుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలియజేశారు.



# ఫర్టిలైజర్స్ షాపుల్లో వ్యవసాయ శాఖ అధికారుల తనిఖీలు

## - రూ. 46 లక్షలు విలువచేసే విత్తనముల అమ్మకాలు నిలుపుదల

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఫర్టిలైజర్ షాపులలో అనంతపురం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం రవి, ఏవో శశికళ, సిబ్బంది గురువారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఏ.ఎస్.ఎఫ్ కంపెనీకి సంబంధించిన కళింగర విత్తనములను శ్రీ భవాని ఏజెన్సీస్, శ్రీ సాయి బాలాజీ ట్రేడర్స్, శ్రీ రేవతి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్, అవని సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపులలో ఆకస్మిక తనిఖీ చేసి 20 లక్షల విలువ గల విత్తనములను అమ్మకాలను వ్యవసాయ అధికారులు నిలుపుదల చేయించారు.

**శ్రావణి ఎంటర్ ప్రైజెస్ పై చర్యలు తీసుకుంటాం : ఏడిఏ రవికుమార్**

కళింగర విత్తనాలతో తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యాయత్నకు పాల్పడిన బత్తలపల్లి మండలం చెందిన రైతు మురళి కళింగర విత్తనాలు కొనుగోలు చేసిన శ్రావణి ఎంటర్ ప్రైజస్ షాప్ లో వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించి రూ. 26 లక్షల విలువ గల కళంగిర విత్తనాముల అమ్మకాలను నిలుపదల చేశారు. బత్తలపల్లి ఉద్యనాశాఖ అధికారి సిపారసుల మేరకు విత్తనాములను శాంపిల్ తీసి, రిజల్ట్స్ ను అనుసరించి యాక్ట్ ప్రకారము శ్రావణి ఎంటర్ ప్రైజస్ పై చర్యలు తీసుకుంటామని ఏ డి ఏ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఏవో శశికళ, ఏ ఈ ఓ మురళీకృష్ణ పాల్గొన్నారు.

**ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రైతుకు వ్యవసాయ అధికారుల పరామర్శ**

ఆత్మహత్య యత్నంకు పాల్పడి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతు మురళిని ఏ డి ఏ రవికుమార్, ఏవో శశికళ గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రైతుకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం రైతుతో కలింగర పంట వల్ల జరిగిన నష్టాన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# 21న వారపు సంత వేలం - ఈఓఆర్డి దివాకర్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రతి శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన వారపు సంత, పశువుల సంత లో గేటు వసూలు రుసుము చేయడానికి 21వ తేదీన స్థానిక పంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈ ఓ ఆర్ డి దివాకర్ తెలిపారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను వారపు సంతానం దుకాణాల నుండి, పశువుల సంతలో కలయ విక్రయదారుల నుండి రుసుములు వసూలు చేయడానికి గాను ఆసక్తి గలవారు వేలం లో పాల్గొనాలని కోరారు. వేలంలో పాల్గొనేవారు రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చెల్లించాలన్నారు. డిపాజిట్ చెల్లించని వారు వేలంలో పాల్గొనరాదు అన్నారు. వారపు సంత, పశువుల సంత వేలంలో పాల్గొని పోటీదారులు ఐదు లక్షల రూపాయల ఆస్తి ధృవీకరణ పత్రం సమర్పించాలని, ఆస్తి ధ్రువీకరణ పత్రం లేని వారు రెండు లక్షల రూపాయలు అదనం గా డిపాజిట్ చేయాలన్నారు. ఆసక్తి గల వారు ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాల మేరకు సంబంధిత పత్రాలు సొమ్ము చెల్లించాలన్నారు. పంచాయతీకి ఎటువంటి బకాయిలు ఉండకూడదన్నారు.

# ఎస్సీ కాలనీ యందు బోరు వేయించిన సర్పంచ్, నాయకులు

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ యందు గురువారం కూడేరు సర్పంచ్ లలితమ్మ మండల తెదేపా నాయకులు కలిసి నీటి బోర్ వేయించారు, ఈ సందర్భంగా టిడిపి నాయకులు జయప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ౹౹ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ఆదేశాల మేరకు ఎస్సీ కాలనీ యందు గ్రామ పంచాయతీ నిధులతో బోరు వేయించినట్లు తెలిపారు,త్రాగు నీరు సమృద్ధిగా పడడంతో, సంతోషాన్ని వ్యక్తపరిచారు,ఈ వేసవిలో కాలనీ వాసులకు తాగు నీటి కష్టాలు పూర్తిగా తీరిపోయినట్లు తెలిపారు, ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు, ఎస్సీ కాలనీవాసులు పయ్యావుల శ్రీనివాసు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కూడేరు టిడిపి నాయకులు, కూడేరు సర్పంచ్ లలితమ్మ,జయ ప్రకాష్ గౌడ్,బాట వెంకటేష్, బొమ్మయ్య, గొల్ల వెంకటేష్, ఎద్దుల సుధాకర్ నాయుడు, అంకే బీమా, రాయమ్మ లో వెంకటేష్, చిన్న ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



# మీ కలలను.. సామర్థ్యాలను.. మిమ్మల్ని మీరు విశ్వసించాలి

## - విద్యార్థులు నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి - కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,




గుత్తి, మేజర్ న్యూస్ : - లిమీ కలలను.. మీ సామర్థ్యాలను.. మిమ్మల్ని మీరు విశ్వసించాలని, అప్పుడే విజయం సాధించగలరని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం గుత్తి పట్టణ శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రీసెర్చ్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో "నా ప్రయాణం.. స్ఫూర్తిదాయకమైన ప్రసంగం"లో భాగంగా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అనేది కేవలం అకడమిక్స్ గురించి మాత్రమే కాదని, ఇది సృజనాత్మకత సమస్య పరిష్కారానికి సంబంధించినదన్నారు. విద్యార్థులు ప్రపంచానికి భవిష్యత్తు రూపకర్తలని, వాస్తవ ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను రూపకల్పన చేస్తారన్నారు. మీ ఆలోచనలు, మీ అభిరుచి, మీ పట్టుదల మనం నివసిస్తున్న ప్రపంచాన్ని తీర్చిదిద్దుతాయన్నారు. మీ కలలను, సామర్థ్యాలను, మిమ్మల్ని మీరు విశ్వసించాలని విద్యార్థులకు సూచించారు. వైఫల్యం విజయానికి వ్యతిరేకం కాదని, అది విజయంలో ఒక భాగమని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి పొరపాటు, ప్రతి ఎదురుదెబ్బ నేర్చుకోవడానికి, ఎదగడానికి ఒక అవకాశమన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్టు "కెరటం నాకు ఆదర్శం లేచి పడుతున్నందుకు కాదు, పడినా లేస్తున్నందుకు" అని అన్నారు. విద్యార్థులు వారి సత్తా ఏంటో ప్రపంచానికి చూపించాలని, రిస్క్ తీసుకోవడానికి, ప్రయోగాలు చేయడానికి, భయపడవద్దన్నారు. ఇంజనీర్లుగా మార్పు తెచ్చే శక్తి మీకు ఉందని, సృష్టించడం, సృజనాత్మకత, ప్రేరణ కలిగించడం ద్వారా మీరు ఎంచుకున్న రంగంలో ముద్ర వేయాలన్నారు. మీ తోటి విద్యార్థులకు డ్రగ్స్ యొక్క ప్రభావాలు గూర్చి అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులకు మానసిక, ఆరోగ్య సేవలు మరియు కౌన్సిలింగ్ అందించడం ద్వారా డ్రగ్స్ మహమ్మారి నుంచి బయటపడవచ్చున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్, ఐఓటి వంటి అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీల్లో బలమైన పునాదిని నిర్మించుకోవాలన్నారు. కమ్యూనికేషన్, టీమ్ వర్క్ మరియు నాయకత్వం వంటి సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలన్నారు. మీ రంగంలోని తోటివారు మరియు నిపుణులతో నెట్వర్కింగ్ ఏర్పాటు చేసుకొని అవసరమైనప్పుడు సలహాదారులు లేదా మార్గదర్శకుల సహాయం తీసుకోవాలన్నారు. - 2047 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం మొదటి స్థానంలో ఉండాలంటే సాంకేతిక నైపుణ్యం కలిగిన యువకుల కృషి ఈ దేశానికి ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. సాంకేతిక నవీకరణ, సుస్థిరాభివృద్ధి, స్మార్ట్ నగరాలు, జాతీయ భద్రత, విద్య , శిక్షణ, సామాజిక సమస్యల పరిష్కారం రంగాలలో నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా నేటి యువ ఇంజనీర్లు సాంకేతిక, ఆర్థిక, మరియు సామాజిక అభివృద్ధికి కీలక పాత్ర పోషించి 2047 నాటికి భారత్ ను అగ్రగామి దేశంగా రూపొందించాలన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులతో ఇంటరాక్ట్ అయి, అధ్యాపకునిగా మారి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పాఠాలు చెప్పారు. వారి ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలన్నారు. మీ సమస్యలకు మీరే జవాబు చెప్పాలని, అవకాశాలను అందిపుచ్చుకోవాలని, అందుకోసం అవసరమైన శ్రమ పెట్టాలని, శ్రమ పెట్టకుండా ఏది సాధించలేరన్నారు. విజయం అంటే బతికి ఉండాలి, మానసికంగా ధైర్యంగా, ఆరోగ్యంగా ఉండాలి, మీ గురించిన పాత్రలను పూర్తి చేయాలి, మంచి చేయాలి, ఇతరులకు చెడు చేయరాదన్నారు. నేను ఐఏఎస్ చదివేటప్పుడు ఐఏఎస్ కావాలని అనుకున్నానని, దానిని సాధించానన్నారు. మీకు కూడా ఒక గోల్ ఉండాలని, ఏం చేయాలనుకున్నారో దానిని ఫుల్ ఫిల్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు వారి భవిష్యత్తును వారే సృష్టించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇయర్ ఆఫ్ ఏఐ 2025-26 బ్యానర్ ని జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ని కళాశాల ఎండి, తదితరులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, డీఎల్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ ఉషారాణి, గేట్స్ కళాశాల ఎండి రఘునాథరెడ్డి, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ సుధాకర్, ఏవో ఇంతియాజ్ భాష, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సమాజంలో ధైర్యంగా జీవించాలి : ఎస్పీ, జడ్జి

హిందూపురం మేజర్ న్యూస్:- మహిళ అంటే ఓ శక్తి అని సమాజంలో మహిళలు ధైర్యంగా జీవించాలని జడ్జి లలిత లక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం హిందూపురం సమీపంలోని తూముకుంట వద్ద ఓ ఫంక్షన్ హాల్ లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు .ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన, తదితర కార్యక్రమాలు అందరిని అల్లరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్జి లలిత లక్ష్మితో పాటు, జిల్లా ఎస్పీ రత్న హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ మహిళలు రాజ్యాంగ హక్కులను వినియోగించుకోవాలని నేటి సమాజంలో చిన్నచిన్న సమస్యలకు గొడవలు పడి భార్యాభర్తలు విడిపోతున్నారని పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు కలిసి జీవించాలని సూచించారు మహిళలు అంటే సమాజంలో ఒక శక్తి అని ప్రతి మహిళ వంటింటికే పరిమితం కాకుండా స్వశక్తితో ధైర్యంగా ముందుకెళ్లాలని చెప్పారు హౌస్ వైఫ్ అంటే నిరుద్యోగి కాదని అది కూడా ఒక ఉద్యోగమేనని మహిళలు ఇంట్లో పని చేసుకుంటూ బయట సంపాదిస్తున్నారని ప్రతి ఒక్క మహిళా కూడా



స్వసక్తితో జీవిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకొని సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అదేవిధంగా సత్యసాయి జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో హిందూపురం డిఎస్పి కెవి మహేష్, సిఐలు కరీం, ఆంజనేయులు, జనార్ధన్, ఒకటవ పట్టణ ఎస్సై శ్రీధర్, చిలమత్తూరు ఎస్సై మునీర్ అహ్మద్, పోలీసు సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# పిఠాపురం జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం

## - భారీగా తరలిన జనసేన సైనికులు

లేపాక్షి,మేజర్ న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నేతృత్వం వహిస్తున్న పిఠాపురం లో నియోజకవర్గంలో నేడు జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు మండలంలోని జనసైనికులు గురువారం తరలి వెళ్లడం జరిగింది. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని హిందూపురం జనసేన నాయకులు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 7 నుండి 10 లక్షల మంది వస్తున్నారని తెలిపారు. ఈ



సభకు కు ఎంత మంది వచ్చిన కూడా ఎవరికి ఏ ఇబ్బంది రాకుండా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్ని ఏర్పా ట్ల ను సిద్ధం చేసారని, అందులో భాగంగా హిందూపురం నియోజకవర్గం నుంచి ఆకుల ఉమేష్ ఆధ్వ ర్యంలో హిందూపురం పట్టణ, రూరల్, లేపాక్షి ,చిలమత్తూరు మండల కన్వీనర్ ల సహకారం తో పిఠాపురం జనసేన నాయకులు పెద్ద ఎత్తున వెళ్లారు.



## కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మించాలని ముఖ్యమంత్రికి విన్నవించిన శింగనమల, మడకశిర ఎమ్మెల్యేలు

### – మంత్రి నిమ్మలకు వినతి పత్రం అందించిన ఎమ్మెల్యేలు

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గంలోని శింగనమల మండలం అలంకరాయునిపేట గ్రామంలో కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు సచివాలయంలోని సీఎం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. అలంకరాయుని పేట గ్రామస్తులు వర్షాకాలంలో కూతలేరు వంక పొంగిన సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే వంక పొంగిన సమయంలో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రివర్యులు సానుకూలంగా స్పందించి, తక్షణమే ఈ వంకపై బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి కలిసిన అనంతరం రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని వారు సచివాలయంలోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ ఉమ్మడిగా వినతిపత్రం అందించారు. వర్షాకాలంలో వంక పొంగినప్పుడు విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు అదేవిధంగా రైతులు, రైతు కూలీలు పనులకు వెళ్లేందుకు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని మంత్రికి వివరించారు. ఏళ్ల తరబడి అలంకరాయునిపేట గ్రామస్తులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపించాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, అలంకరాయునిపేట గ్రామంలో కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కేఎస్ఆర్టిసి బస్సుల అతివేగ ప్రయాణం..

### – అధికారుల చర్యలు మాత్రం శూన్యం

### – జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జిమానిపల్లి నరసింహమూర్తి



మడకశిర,మేజర్ న్యూస్: కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దును ఉన్న మడకశిర ప్రాంతంలో కేఎస్ఆర్టీసీ బస్సుల అతివేగం వలన తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. కర్ణాటక రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన బెంగళూరు, తుమకూరు ప్రాంతాలకు మడకశిర మీదుగా కేయస్ ఆర్టీసీ బస్సులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయన్నారు. కె ఎస్ ఆర్ టి సి బస్సుల అతివేగం వలన మడకశిర ప్రాంతంలో గత ఆరు నెలల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగాయని ఆయన తెలిపారు. గత రెండు వారాలలో కె ఎస్ ఆర్ టి సి ల అతివేగం వలన రెండు ప్రమాదాలు జరగడంతో మడకశిర పోలీస్ స్టేషన్ ఎదుట రెండు కేఎస్ఆర్టిసి బస్సులు దర్శనమిస్తున్నాయన్నారు. బస్సుల డ్రైవర్లు పట్టణంలో అతివేగంగా నడపడమే కాకుండా రోడ్డు భద్రతలు పాటించడం లేదన్నారు. డ్రైవర్ల నిర్లక్ష్యం వల్లే ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని స్థానికులు వాపోతున్నారని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహమూర్తి తెలిపారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ అధికారులు స్పందించి కర్ణాటక రాష్ట్ర ఆర్టీసీ అధికారులతో మాట్లాడి , కేఎస్ఆర్టిసి బస్సు డ్రైవర్ల అతివేగం, నిర్లక్ష్యం వలన జరిగిన ప్రమాదాలలో గాయపడిన వారికి తగిన న్యాయం చేసి, వారిని ఆదుకోవాలని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను, కర్ణాటక ప్రభుత్వ అధికారులను, కర్ణాటక రాష్ట్ర 'బస్సు డిపో మేనేజర్లను జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జిమ్మానిపల్లి కోరారు.

## కుటుంబ కలహాలతో ఉరేసుకుని ఆత్మహత్య

పరిగి మేజర్ న్యూస్: కుటుంబ కలహాలతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకొన్నాడు ఈ ఘటన పరిగి మండలం శాసనకోట గ్రామంలో బుధవారం మధ్యాహ్నం జరిగింది. సోమందేపల్లి మండలం నడుంపల్లి గ్రామానికి చెందిన కేశవ (32) శాసన కోటకు చెందిన శృతికి వివాహం జరిగింది వీరికి విక్రాంత్ కుమారుడు కూడా ఉన్నారు ఇద్దరి మధ్య నాలుగు సంవత్సరాలు నుంచి మనస్పర్ధలు రావడంతో భార్య పుట్టింటిలోనే ఉందాము బెంగళూరుకి రాను అని చెప్పడంతో ఇంటి వద్ద అమ్మాయి తరఫున బంధువులు అందరూ కలిసి మందలించడంతో అక్కడే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రంగడు యాదవ్ తెలిపారు కేశవ బంధువులు ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేస్తున్నామని తెలిపారు.

## రాష్ట్రవ్యాప్త నిరసనను జయప్రదం చేయండి : సిఐటీయు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వ ప్యాకేజి మోస పూరితంగా ఉందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ను పరిరక్షిస్తామని బీజేపీ, టీడీపీ, జనసేనలు ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు వాగ్దానం చేశాయి. ఎన్నికల ప్రణాళికలో కూడా ప్రకటించారు. కానీ కేంద్ర మంత్రి కుమారస్వామి, సహాయ మంత్రి శ్రీనివాస వర్మ జనవరి 29న విశాఖ స్టీల్ ప్లాంట్ను సందర్శించి ప్యాకేజీ ప్రకటించారు. కానీ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ నిధులు మాత్రం కేవలం ఉన్న అప్పులు తీర్చడానికి మాత్రమే ఉపయోగించాలని, స్టీల్ ప్లాంట్ కార్మికుల జీతాలకు గానీ, ముడిసరుకు కొనడానికి గానీ, ప్లాంట్ నడపటానికి కావాల్సిన పరికరాలు ఎ కొనడానికి ఉపయోగించరాదని ప్రకటించారు. కేటాయించిన ప్యాకేజీ ద్వారా ఉన్న అప్పులు తీర్చి ప్రైవేట్ వారికి అప్పులు లేని ప్లాంటు ధారాదత్తం చేయాలనే కుట్ర తప్పు,ప్లాంట్ పునరుద్ధరణకు గానీ, నడపడానికి గానీ తోడ్పడదన్నారు. విశాఖ స్టీలు సెయిల్లో విలీనం చేయడం సాధ్యం కాదని స్టీల్మంత్రి శ్రీనివాస వర్మ ప్రకటించడం అన్యాయమని, విశాఖ స్టీల్ప్లాంట్ మూడో బ్లాష్ ఫెర్నెష్ ను ఆగస్టు 2025 నుండి నడిపిస్తామని చెప్పడం మోసపూరితమే అన్నారు.



ప్లాంట్ నడవాలంటే కనీసం కార్మికులకు చట్టబద్ధంగా జీతాలు చెల్లించాలి. ఉత్పత్తికి కావాల్సిన ముడిసరుకును కొనకుండా ప్లాంట్ నడుస్తుందా మోసపూరితంగా ప్యాకేజీ ప్రకటించి రాష్ట్ర ప్రజలను, కార్మికులను మభ్య పెడుతున్నారు. కావాలనే కేంద్ర ప్రభుత్వం ఈ తప్పుడు నిర్ణయం చేసింది. రాష్ట్రంలోని ముడి ఇనుప ఖనిజాన్ని విశాఖ స్టీల్ ప్లాంట్కు కేటాయించే బాధ్యత ముఖ్యమంత్రి గారిదే. ప్లాంట్ నడపడానికి అవసరమైన నిధులు కేంద్రం నుండి తీసుకురావాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా, ప్లాంట్కు గనులు కేటాయించాలని మార్చి 14న జిల్లాలో అన్ని ప్రాంతాలలో తీవ్ర నిరసన తెలియజేయాలని ప్రజలకు, ఉద్యోగ కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. పిలువు అమలుకు ప్రజలు, ఉద్యోగ, కార్మిక, కర్షక సంఘాలన్నీ జయప్రదం చేయాలని కోరుతున్నాం.

## నాటుసారాకు దూరంగా ఉండండి

### – ఎక్సైజ్ అబ్కారి శాఖ అధికారులు

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం స్థానిక మండల కేంద్రలోనే తాసిల్దార్ కార్యాలయంలో నందు గురువారం రోజున ఎక్సైజ్ అబ్కారి శాఖ వారు రెవెన్యూ సిబ్బందితో కలిసి నాటు సారాను సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. నాటు సారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయ కార్యక్రమాన్ని ప్రారంభించిదని ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రచార కార్యక్రమాల ద్వారా నాటు సారా వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి వివరించారు. కల్తీ ఘన , ద్రవ పదార్థాలతో విషపూరితమైన రసాయనాలతో తయారు చేసినటువంటి నాటుసారని సేవించడం వల్ల మనిషి యొక్క ఆరోగ్యంతో పాటు ఆర్థిక , సామాజిక పరిస్థితిలు దెబ్బతింటాయని తద్వారా కుటుంబాలు కూడా చిన్న భిన్నమయ్యే పరిస్థితిలో ఏర్పడతాయని ప్రాణాలను కోల్పోవడమే కాకుండా మన మీద ఆధారపడి జీవిస్తున్నటువంటి కుటుంబ సభ్యులను నిరాశ్రయం చేయడమే అవుతుందని అంతేకాకుండా నాటు సారాయి అమ్మటం తయారు చేయటం రవాణా చేయటం కలిగి ఉండుట చట్టరీత్యా నేరమని చట్టాన్ని అతిక్రమించి నాటు సారాయి అమ్మి న, లేదా రవాణా చేసిన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలియజేశారు. ఎవరైనా గ్రామాలలో పట్టణ ప్రాంతాలలో నాటు సారా కేంద్రాలను నిర్వహించిన లేదా తయారు చేసిన అమ్మినా చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందిని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలియజేశారు. ఎక్సైజ్ శాఖ సంబంధిత ఫోన్ నెంబర్లకు 08554-275515 సమాచారం తెలియజేయాలని ఎక్సైజ్ పోలీస్ శాఖ తెలియజేసింది.

### తక్కువ జనాభా ...ఎక్కువ సమస్యలు..

## గ్రామాలను సందర్శించలేని స్థితిలో అధికారులు.!

### – సమస్యలు పరిష్కరించలేని స్థితిలో అధికారులు..! మిగులు నిధులున్నా నిరుపయోగమేనా..?





శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని గోవిందరాయునిపేట గ్రామంపై అధికారులు వివక్షత ఎందుకు చూపుతున్నారో అర్థం కావడం లేదని పలువురు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ గ్రామానికి తారు రోడ్డు వేయడానికి రహదారి అంతా కంకర తోలి తార వేయకుండా అలాగే వదిలేసారు.ఈమధ్య కాలంలో పలు మీడియాలలో, సోషల్ మీడియాలో అధ్వాన స్థితిలో గోవిందరాయునిపేట రోడ్డు అని వచ్చిన కనీసం అధికారులు పరిశీలించలేని స్థితిలో ఆఫీసులకే పరిమితం అవుతున్నారు.నిన్నకాక మొన్న జరిగిన మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో గ్రామాల అభివృద్ధికి నిధులున్నాయి ఉపయోగించు కోవాలని ఓ అధికారి తెలియజేయడం జరిగింది.మరీ మాచిన్న గ్రామంలో అనేక సమస్యలున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.గ్రామంలో దాదాపు 100 కుటుంబాలు నివాసం వుండగా 250మంది జనాభా వున్నారు.గ్రామంలోని వాటర్ ట్యాంకు పాచిపట్టి వుంది.తమ గ్రామంలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసే పరిస్థితి లేదు. వున్న నాలుగు సందుల రహదారిలో రెండు ముఖ్యమైన బజారులు కనీసం సీసీ రోడ్లకు నోచుకోలేదు.కరెంటు వుంటే కొన్ని ఇండ్లకు నీరు వస్తాయి చిన్న ట్యాంకుకు అసలు నీరు చేరడం లేదు. ప్రధాన రహదారిన నడవాలంటే నరకం చూడాల్సిన పరిస్థితి ఎర్పడుతుందని పలువురు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోవిందరాయనిపేట గ్రామ రహదారి సమస్యను తీర్చాలని అధికారుల దృష్టికి గ్రామస్థులు ఎన్నిమార్లు తీసుకెళ్ళిన ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. కనీసం అధికారులు తమ గ్రామ గ్రామాన్ని పరిశీలించిన పాపాన పోలేదని పలువురు గ్రామస్థులు విమర్శిస్తున్నారు.





## టెట్‌లో అర్హత సాధించిన ప్రతి గిరిజన విద్యార్థికి ఉచిత డిఎస్సి శిక్షణ ఇవ్వాలి

### – డిటిడబ్ల్యుఓ కు గిరిజన సంఘాల నాయకులు వినితి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా టెట్ లో అర్హత సాధించిన ప్రతి గిరిజన విద్యార్థికి ఉచిత డీఎస్సీ శిక్షణ ఇవ్వాలని డిటిడబ్ల్యుఓ బి రామాంజనేయులు కు గిరిజన సంఘాల నాయకులు మల్లికార్జున నాయక్, శివ శంకర్ నాయక్ లు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అత్యంత కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాలో గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన డీఎస్సీ, టెట్,మరియు గ్రూప్ త్రీ కోచింగ్ సెంటర్లు నిర్వహించి అనేకమంది గిరిజనుల నిరుద్యోగ యువతకు ఉత్తమ నాణ్యమైన శిక్షణ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేసిన తేజ కోచింగ్ సెంటర్ కు మరొకసారి ఈ రాయలసీమ ప్రాంతంలో విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ ఇచ్చేందుకు ప్రభుత్వం వారికి అవకాశం కల్పించడం పట్ల గిరిజన సంఘాల తరఫున హర్షం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు . టెట్ లో అర్హత సాధించిన ప్రతి గిరిజన విద్యార్థికి అవకాశం కల్పించాలన్నారు.గతంలో దరఖాస్తు చేసిన,చేయలేక పోయిన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించి గిరిజనులకు తోడ్పాటు ను అందిచాలని కోరారు. భవిష్యత్తు లో ఈలాంటి కోచింగ్ సెంటర్ పై మా కృషి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం యువ నేతలు ధనుంజయ నాయక్, కృష్ణ నాయక్, రవి నాయక్, కిషోర్ నాయక్ పాల్గొన్నారు.

## పాడి రైతులకు పశు భీమాతో ఆర్థిక భద్రత



నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులను దృష్టిలో ఉంచుకొని ప్రతిష్టాత్మకమైన పశు బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి పాడి రైతు తన పశువు అకాల మరణం వలన ఆర్థికంగా నష్ట పోకూడదనే మంచి ఆలోచనతో ఈ పథకాన్ని ప్రభు త్వం ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు గరిష్టంగా ఐదు పశు వులకు భీమా చేసుకునే సౌలభ్యం కల్పించిందనిపాడి పశువు కలిగిన ప్రతి రైతు దగ్గరలోని రైతు సేవ కేంద్రం పశువైద్య సహాయకులు, పశు వైద్య సిబ్బంది ద్వారా పాడి పశువుల భీమా చేయించుకోవాలన్నారు. ఈ పథకం కింద ప్రభుత్వ సబ్సిడీ రూ. 1536 రూపాయలు, రైతు వాటా 398 రూపాయలు చెల్లించి మూడు సంవత్సరాల పాటు ప్రతి పాడి పశువులకు భీమా చేయించుకున్న వివిధ కారణాల వలన పశువులు మరణించిన, రైతు ఆర్థిక నష్టం వాటిల్లకుండా ఉపయోగపడుతుంది. ప్రతి పాడి రైతుల, గొర్రెల కాపరులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవా ల్సిందిగా రెడ్డిపల్లి పశువైద్యాధికారి డాక్టర్ రవి నాయక్ తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న రైతులు ఆయా పశు వైద్యాధికారుల సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలని తెలిపారు.

## గ్రౌండ్ వ్యాలిడేషన్ నిర్వహించిన రీసర్వే అధికారులు

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం పి. నారాయణపురం గ్రామ సచివాలయం నందు గురువారం రోజున జయపురం రెవెన్యూ పరిధిలోని భూముల రైతుల కు ఇటీవల భూ రీ సర్వే లో భాగంగా రైతులకు నోటీసు ఇచ్చి భూములు కొలవడం జరిగింది, ఆభూములు సంబంధించి గ్రౌండ్ వాలిడేషన్ బ్లాక్ 12 లో భూముల మధ్య వ్యత్యాసాన్ని, గట్ల మధ్య వ్యత్యాసాన్ని ఒక ఐదు సెంట్లు అటు ఇటు భూముల మధ్య తేడాను రైతుల సమక్షంలో తెలియజేయడం జరిగింది. ఆ భూములకు సంబంధించిన రైతులు కూడా రైతులకు సర్వే అధికారులకు సహకరిస్తూ గ్రౌండ్ వ్యాలిడేషన్ వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మహబూబ్ బాషా,రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, మండల సర్వేయర్ అయోష సిద్ధికి, గ్రామ సర్వేయర్లు , గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొనడం జరిగింది.



## గ్రామ వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగులకు హేతుబద్ధీకరణ ప్రక్రియలో న్యాయం చేయండి

### – రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ – రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గ్రామ వార్డు సచివాలయ హేతుబద్ధీకరణ ప్రక్రియలో ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులను మూడు విభాగాల ఉద్యోగులుగా విభజించడం జరిగింది. అందులో టెక్నికల్ ఫంక్షరీస్, మల్టీపర్పస్ ఫంక్షనరీస్, మరియు యస్ప్రేస్ ఫంక్షనరీస్ .దివ్యాంగ ఉద్యోగులను మల్టీపర్పస్ ఫంక్షనరీస్ గా వేయడం వల్ల దివ్యాంగ ఉద్యోగులు అనేక రకాల ఇబ్బందులకు గురి అవడమే కాకుండా వాళ్ళు చేసే విధులలో నాణ్యత లోపించడంతో పాటు ప్రజా ప్రయోజనాల రిత్యా ప్రజలు ఇబ్బంది పడతారు. దివ్యాంగ ఉద్యోగులకు సర్వేల నుండి తక్షణమే మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాము, దివ్యాంగ ఉద్యోగులు ఏకకాలంలో వివిధ రకాల విధులను నిర్వర్తించడంలో వారికి ఉన్న అంగవైకల్యం దృష్ట్యా చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవడంతోపాటు వారిలో ఆత్మవిశ్వాసము ఆత్మ అభిమానం కూడా కోల్పోతారు. కావున 40% పైన వైకల్యం ఉన్న దివ్యాంగ ఉద్యోగులు హేతుబద్ధీకరణలో మిగులు ఉద్యోగులుగా చూపించి వారి మాతృ శాఖలో దివ్యాంగ ఉద్యోగులను వారి చదువు, అంగవైకల్యాన్ని తగ్గట్టు వాళ్ళు చేసుకోగలరు పోస్ట్ ను కేటాయించి దివ్యాంగ ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయంలోనే పనిచేసుకునే విధంగా ప్రభుత్వాలు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాము. వారి మాతృ శాఖలలో ఖాళీలు లేని పక్షాన దివ్యాంగ ఉద్యోగులకు ఒక ఆప్షన్ ఇచ్చి ఖాళీగా ఉండే ఇతర శాఖలలో సర్దుబాటు చేయాలని కోరుకుంటున్నాము.గత ఐదు సంవత్సరాలకు దివ్యాంగ ఉద్యోగులు అనేక రకాలైనటువంటి ఇబ్బందులతో మానసిక ఒత్తిడితో విధులను నిర్వహిస్తున్నారు. అపార అనుభవం గల ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు దివ్యాంగుల పట్ల ఎంతో సానుకూలంతో ఎన్నో విధాలుగా దివ్యాంగులను ఆదుకుంటూ దివ్యాంగుల పెన్షన్ను కూడా రెట్టింపు చేసినటువంటి ఘనత నారా చంద్రబాబు నాయుడు కి దక్కుతుంది అదేవిధంగా దివ్యాంగ ఉద్యోగుల పట్ల కూడా సానుకూలంగా స్పందించి దివ్యాంగ ఉద్యోగులకు ఫీల్డ్ విధుల నుండి మినహాయింపు ఇచ్చి క్షేత్రస్థాయి లో దివ్యాంగ ఉద్యోగులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కరించి దివ్యాంగుల చట్టం 2016 అనుసరించి దివ్యాంగ ఉద్యోగులు సమాజంలో ఆర్థికంగా సామాజికంగా ఎదిగే విధంగా



ప్రోత్సహించాలని దివ్యాంగ ఉద్యోగుల సంఘం తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము. దివ్యాంగ ఉద్యోగులకు సీనియార్టీ లిస్టులో దివ్యాంగ ఉద్యోగుల కోటాను పారదర్శకంగా అమలు చేయాలని మరియు దివ్యాంగ ఉద్యోగులకు 2016 దివ్యాంగులు చట్టం అనుసరించి ప్రమోషన్లలో 4% రిజర్వేషన్ అమలుపరిచి సీనియార్టీ ప్రాతిపదికన దివ్యాంగ ఉద్యోగులకు తక్షణమే ప్రమోషన్లు కల్పించాలని, దివ్యాంగ ఉద్యోగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, మరియు దివ్యాంగ ఉద్యోగుల మీద భౌతిక , సామాజిక దాడులకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని, సమాజంలో దివ్యాంగ మరియు దివ్యాంగ ఉద్యోగుల మీద వివక్షతకు తావు లేకుండా సమాజంలో అందరూ సమానమని నినాదం తో దివ్యాంగ ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని ఆత్మ అభిమానాన్ని పెంపొందించే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ఉన్నత స్థాయి అధికారుల మీది ఎంతైనా ఉంది. అదేవిధంగా దివ్యాంగ ఉద్యోగుల చట్టాల మీద అవగాహన కలిగి ఉండి , ప్రభుత్వం నియమ నిబంధనలకు లోబడి దివ్యాంగ ఉద్యోగుల హక్కులను పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉన్నత స్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. అదేవిధంగా గ్రామ వార్డు సచివాలయ దివ్యాంగ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో మరియు ఫీల్డ్ విధుల్లో పడుతున్నటువంటి ఇబ్బందులను తెలుసుకొని అసెంబ్లీ లో గ్రామ వార్డ్ సచివాలయ దివ్యాంగ ఉద్యోగులకు ఫీల్డ్ విడుదల నుండి మినహాయింపు ఇవ్వాలని మాట్లాడి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినటువంటి పులివెందుల శాసనమండలి సభ్యులు గౌరవనీయులు పెద్దలు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నగారికి దివ్యాంగ ఉద్యోగుల సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము అని రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మరియు రాష్ట్ర అదనపు కార్యదర్శి ప్రేమ్ సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి గణేష్ వర్మ పత్రిక ముఖంగా తెలియజేశారు.

## 10వ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

### – విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లాలి
### – చదువుతోనే ప్రతి ఒక్కరి భవిష్యత్తు ఆధారపడి ఉంది
### – నేటి విద్యార్థులే రేపటి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లి గ్రామంలోని గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2025 వ సంవత్సరం 10వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థి విద్యార్థినులకు పరీక్షకు కావలసినటువంటి మెటీరియల్ ను పూర్వ విద్యార్థులు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మంజునాథ్, లోకేష్ మాట్లాడుతూ ఈనెల మార్చి 17వ తేదీ నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని అందువల్ల పరీక్షల సమయాన్ని వృధా చేయకుండా బాగా చదువుకోవాలని సూచించారు. పాఠ్యాంశాలను డివైజ్జ్ చేస్తుండాలన్నారు. మేము కచ్చితంగా మంచి ఉత్తీర్ణతతో సాధించగలం అనే నమ్మకంతో వుండాలన్నారు. మంచి ఆలోచన వుండాలన్నారు. ఎవరి కోసమో కాకుండా మీకోసం మీరు కష్టపడాలన్నారు. మీ తల్లిదండ్రులకు చదువు బాధ తెలుసు కాబట్టి వారు కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా చదువును మానుకోకూడదన్నారు. ప్రతిరోజు పత్రిక పేపర్లు, పుస్తకాలు చదవడం వల్ల జనరల్ నాలెడ్జ్ పెరుగుతుందన్నారు. 10వ తరగతి తరువాత చదివే చదువులు మీ జీవితానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఏదైనా అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. విద్యార్థులు అంతా వంద శాతం ఉత్తీర్ణత సాధించారని సూచించారు. అదేవిధంగా ఇప్పుడున్న విద్యార్థులే రేపటి సమాజాన్ని మార్చే పౌరులుగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమాజాన్ని మార్చే శక్తి కేవలం విద్యార్థులకు మాత్రమే ఉందని తెలిపారు. ఈ సమాజాన్ని ఒక విద్యార్థి మార్చగలడు, ఈ సమాజాన్ని ఒక పెన్ను మార్చగలదు ఈ సమాజాన్ని ఒక పుస్తకం మార్చగలదు ఈ సమాజాన్ని ఒక టీచర్ మార్చగలడు అని గతంలో మేధావులు చాలా మంది చెప్పేవారన్నారు. ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు కూడా ప్రస్తుత విద్యాభ్యాసంలోనే చదువుతోపాటు ఈ సమాజంలో జరుగు తున్న అవినీతిని కూడా ఏదైనా తప్పులు కానీ మనం ప్రశ్నించడం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.2025 లో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం మన జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలని విద్యార్థులకు పిలుపుని చ్చారు. ప్రతి ఒక విద్యార్థులు కూడా 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎటువంటి భయం లేకుండా ప్రశాంతంగా రాయాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో కేశవయ్య, శివశంకర్, వీరేంద్ర, మనోజ్, మల్లికార్జున, మదన్ కుమార్, మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వదీప్తి స్కూల్లో ఘనంగా 11వ వార్షికోత్సవం

పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం పరిధిలోని విశ్వదీప్తి స్కూల్లో 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎంఈఓ 2 శేషాచలం అబ్రహం కుట్టియన్కల్ పరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృప సత్యరాజ్ అమర్ విద్యా మందిర్ కరస్పాండ్ ఇబ్రహీం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువు విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులు సోషల్ మీడియాలకు బానిసలు కాకుండా తగు జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు వార్షికోత్సవ కార్యక్రమంలో పలు సందేశాత్మకమైన సాంస్కృతిక కార్యక్రమాలు డాన్సులు నాటికలు చేసి విద్యార్థులు కుటుంబంలో తల్లిదండ్రులు మొబైల్స్ బానిసలు అయితే విద్యార్థులు ఆరోగ్యాల పట్ల ఎలాంటి ప్రభావం చూపుతాయి దానివల్ల తల్లిదండ్రులు మానసికంగా ఇబ్బందులకు గురవుతారు అనే కార్యక్రమం నాటికలు చేసి అబ్బురపరిచారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవికుమార్ నరేష్ రెడ్డి

నాగమణి నాగప్రభ నందిని ముబాశిరా రోజా శిరీష వీణ జ్యోతి ఆశ నందిని సుహాసిని ఇతర ఉపాధ్యాయ బృందం. విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లు

తాడిపత్రి మేజర్ న్యూస్: పేద ప్రజలకు సేవ చే యాలనే లక్ష్యంతో అన్ని వర్గాల ప్రజల కు షబానా ఐ కేర్ సహకారంతోనే గురువారం ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు అందించినట్లు చుక్కలూరు గ్రామ ఇంచార్జ్ టిడిపి నాయకులు నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షబానా ఐ కేర్, సూఫీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామంలోని పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేశారు. అంతేకాకుండా కంటి అద్దాలు, మందులు అందజేశారు. ఆపరేషన్లు చేయించుకున్న వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి వివరించారు. అనంతరం షబానా ఐ కేర్, సూఫీవెల్ఫేర్ సొసైటీ సిబ్బందికి నాగరాజ్ఈ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు తెలిపారు.

# రోడ్డుపైన మురుగు నీరు

### - ద్విచక్ర వాహనదారులు పాదాచారులు బెంబేలు.. ఆదాచారాలు
### - రోగాలు వస్తున్నాయని స్థానికులు ఆవేదన - పట్టించుకోని మేజర్ పంచాయతీ పాలకులు

తలుపుల, మేజర్ న్యూస్ : తలుపుల మేజర్ పంచాయతీ లోని ఉన్న ప్రధాన రహదారి పైన..చుట్టుపక్కల వారు రోడ్డుపై మురుగు నీరు ఇష్టానుసారంగా వేయడంతో జరుగుతోంది. పంచాయతీ కార్యాలయం నుంచి మీసేవ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు నిత్యం మురుగునీరు రోడ్డుపై ఏరులాని ప్రవహిస్తూనే ఉంటుంది. రోడ్డుపై నిత్యం వాహనాలతో పాటు పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బ దులకు పడుతూ బెంబేలెత్తిపోతున్నారు. స్థానికంగా ఉన్న ప్రజలు ఇలా రోజు మురుగు తొక్కల్సిం దేనంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీ సేవ కోసం వివిధ పనుల నిమిత్తం కొరకు వచ్చిన ప్రజలు అక్కడ మురుగు నీరు నిల్వ ఉండటం ఇలా మురికి నీరు రోడ్ల పైన ఉంటే రోగాలు ప్రబలే అవకాశం ఉందని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, స్పందించి మురుగు నీరు రోడ్డుపై వేస్తున్న వారిని గుర్తించి నోటీసులు జారీ చేస్తే ఈ సమస్యను సులభతరంగా నియంత్రించవచ్చని మండల కేంద్ర



వాసులు పేర్కొంటున్నారు. చూడాలి మరి మండల కేంద్ర వాసుల ఈ మురుగు కష్టాలు తప్పుతాయో.. లేక మాకేమి ఇబ్బంది లేదు.. మురుగు ప్రవహించనీలే అని పాలకులు వదిలేస్తారో కాలమే నిర్ణయిస్తుంది.